# పెద్దకథ

'నానీ! కళ్లుమూసుకో నాన్నా" శ్యామల సబ్బుతో పిల్లాడి ముఖం కడిగింది చెవులు వీధిలో స్కూటరు శబ్దం కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నాయి కొడుకుని ఎత్తుకుని తుడుస్తూ హాల్లోకి వచ్చి కిటికీలోనుంచి బయటకి చూసింది

వీధిలో జనం హడావుడిగా తిరుగుతున్నారు

గడియారం సరిగా ఆరుగంటలు చూపిస్తోంది 'ఎప్పుడూ యింతే అనుకున్న సమయానికి యింటికి రావడం అనేది ఏనాడూ అలవాటులేదు' శ్యామలకి భర్తమీద మనసులో విసుగు ప్రారంభమయింది పోనీ తను వచ్చేసరికి అన్నీ తయారుగా ఉంటే వెంటనే బయలుదేర గలిగితే షో మొదటికి అందుకోవచ్చు నానికి బట్టలు తొడిగి, వాడి బుగ్గలకి పౌడరుకొట్టి మంచం మధ్యగా కూర్చో పెట్టింది తను బట్టలు మార్చుకుందామని



# సంసారానికి సంకెళ్ళు

అత్తిలి వెంకటరత్నం

గడాయరు తెరచి మళ్ళీ జ్ఞాపకం వచ్చి వంటగదిలోకి వెళ్లింది.

ప్లేటులో టిఫిను, గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చిపెట్టి, కాఫీ ఫ్లాస్కు దగ్గరగా జరిపింది. చివరకి హడావుడిగా బట్టలు మార్చుకుని వచ్చేసరికి టైము మరొక పదిహేను నిమిషాలు జరిగింది ముందుకి.

రమణమూర్తి వస్తున్న సూచనలేమీ కనపడలేదు. ఒకసారి నిరుత్సాహంగా నిట్టూర్చి వీధితలుపు తెరచి గుమ్మంలో నిలబడింది.

క్షణంక్షణం ముందుకి నెట్టుకుంటూ పోయాయి. శ్యామల విసుగు, చిరాకు, కోపంలోకి మారటానికి ముందుకి నడచిపోతున్న కాలం చాల సహాయపడుతోంది.

తలుపు దగ్గరగా లాగి మళ్ళీ లోపలికి వచ్చేసింది. నాని మంచం మీదే నిద్రపోయాడు. వాడి ప్రక్కన కూర్చుని బొత్తాములు విప్పి నిద్ర మెలకువ రాకుండా చొక్కా, లాగూ తీసేసి ప్రక్కకి పడేసింది. వాడు కితకితలు పుట్టి నిద్రలోనే నవ్వాడు. మరొప్పుడయితే శ్యామల ఆ అందానికి కొడుకుని నిద్ర మెలుకువ వచ్చేంత గట్టిగా ముద్దుపెట్టుకుని ఉండేది. ఆక్షణంలో మాత్రం చూస్తూ వూరుకుంది.

చీకటితెరలు గదిలోకి ప్రసరించాయి.

శ్యామల కోపం ఆమె ఆలోచన పరిధిని పెంచి అవకతవక చేస్తోంది. కొంచెం సేపటికి లేచిలైటు వేసింది. గడియారం దగ్గరగా ఏడు గంటలు చూపిస్తోంది.

స్కూటరు హారను, తర్వాత ఆగిన శబ్దం పరిచితంగా వినబడ్డాయి. మరుక్షణం రమణమూర్తి లోపలికి వచ్చాడు. ఒకసారి శ్యామల తయారయిన బట్టలవంక, బల్లమీద అమర్చిన టిఫిను కాఫీల వంక చూసి నీరసంగా నవ్వాడు.

శ్యామల భర్తవంకకూడా చూడలేదు. నిద్రపోతున్న కొడుకు జుట్టులో చిక్కులు తీస్తున్న ట్లుగా వ్రేళ్ళు కదుపుతూ కూర్చుంది.

''అనుకోకుండా ఉండిపోవలసి వచ్చింది మరి.'' రమణమూర్తి కూర్చుని చొక్కా బటన్సు విప్పాడు. భార్య మవునంగా ఉండిపోయేసరికి మళ్ళా అన్నాడు. ''అయిదున్నర వరకూ వద్దామనే అనుకున్నాను. తీరా బయలుదేరబోయేసరికి.....''

శ్యామల మధ్యలోనే అంది. ''నాకు చెప్పక్కరలేదు, మామూలేగా. మీరు యింటికి వెళ్లిపోతున్నారని తెలిసి ఒక పేషంటుకి అకస్మాత్తుగా ప్రమాదం ముంచుకొచ్చింది. మీరు మీ విధి నిర్వర్తించడానికి తప్పనిసరిగా ఉండిపోయారు.

రమణమూర్తి మరేమీ మాట్లాడకుండా నిట్టూర్చి వూరుకున్నాడు.

అతనులేచి స్నానంచేసి వచ్చేసరికికూడా శ్యామల అలాగే కూర్చుంది.

''టిఫినువద్దు, ఆలస్యమయిపోయింది'' కాఫీ మాత్రం గ్లాసులో పోసుకుని కూర్చున్నాడు. మధ్యమధ్యలో భార్యవంక చూస్తూ.

శ్యామల పాతవీక్లీ ఏదో చదువుతున్నట్లుగా పేజీలు మాటికే త్రిప్పుతుంది.

రమణమూర్తి గ్లాసు బల్లమీదపెట్టేసి భార్య దగ్గరగా వచ్చి భుజాలమీద చేతులు వేసాడు. ''రేపు తప్పకుండా వెళ్దాం.

శ్యామలచేతులు ప్రక్కకి తొలగిస్తూ, ఒక్కొక్క అక్షరం కోపంగా వత్తి పలికింది. ''యివాళ ఆఖరు రోజు''. మళ్ళీ ఆగి అంది. ''మధ్యాహ్నం మీకు ఆసంగతికూడా చెప్పాను.''

రమణమూర్తి మరేమీ మాట్లాడలేకపోయాడు. ఏం చేయడానికి తోచనట్లు కొడుకు బుగ్గలు వ్రేలితో సున్నితంగా మీటుతూ మంచంమీద కూర్చుండిపోయాడు..

''వాడిని కూడా నిద్ర లేపకండి, నా ప్రాణం తీస్తాడు.'' శ్యామల వాతావరణం చల్లబరచే ప్రయత్నం ఏదీ చేస్తున్నట్లు అనిపించలేదు.

ఒకసారి టైము చూసి అన్నాడు. యింగ్లీషు పిక్చరు అన్నావుగా. యింటర్వెల్ తరువాత కాని మొదలుపెట్టరు. యిప్పుడు వెళ్దాం నడు.

''నాకళ్లనీళ్లు తుడవక్కరలేదు జారిపడి''.

''సరే అయితే'' రమణమూర్తి అంతకన్నా అనడానికి తోచలేదు. కథలు, సినీమాలలో మనుషులలాగ నన్ను క్షమించలేవా యీసారికి అని తను అనగలిగితే భార్య వెంటనే చల్లబడుతుందని అతనికి తెలుసు. చీటికీ మాటికీ ప్రతి చిన్నదానికి క్షమించు అని అనడం వాస్తవిక జీవితంలో అసహజం అని అతని నమ్మకం. యిలాగ జరిగినందుకు తను కూడా బాధపడుతూనే ఉన్నాడు. అది తనుగ్రహించి ఊరుకోవాలి.

రమణమూర్తికి భార్య ఒడిలో కరిగిపోయేంత భావావేశం, రసస్ఫూర్తిలేవు. మనసులో ఉన్న అనురాగం మాటలలో విప్పిచెప్పటం అసహజం కేవలం కథలలో చదవటానికి బాగుంటుందని ఎప్పుడూ అనుకునేవాడు.

అప్పటికి భార్యతో ఏమన్నా ప్రయోజనం ఉండదని చిరాకుపడి అక్కడనుండి లేచి వెళ్లిపోయాడు.

రాత్రి మళ్లీ శ్యామల యీసారి ప్రస్తావన తెచ్చింది.

''అసలు ఆ రోగులమధ్య ఉంటే భార్యా, పిల్లలు గుర్తుకి రారేమో!''

రమణమూర్తి చదువుతున్న పుస్తకం మూసేసి దగ్గరగా వచ్చాడు. ''నీ కోపమేకాని ఏనాడు నా పరిస్థితి అర్థం చేసుకునేందుకు ప్రయత్నించవు. యిదేం నాస్వంతప్రాక్టీసు కాదుకదా! అవసరమయితే మరి ఉండవలసి వస్తుంది.''

''మీతోటి వాళ్లందరూ మీలాగే అంతసేపూ హాస్పిటల్‌లో భజన చేస్తూ కూర్చుంటున్నారా?''

రమణమూర్తి భార్య చేతివేళ్ళు సున్నితంగా తన చేతిలో నొక్కి అన్నాడు. ''యింకపోనిద్దూ. యీసారి నిన్ను ఎప్పుడయినా తీసుకెళ్లకపోతే అందుగాని.''

''మీ హాస్పిటలు, రోగులు, జబ్బులు, అప్పుడూ ఉంటాయి.'' చెయ్యి విడిపించుకుంది.

''పోనీ నా కోసం కొంచెంసేపు చూసి, నువ్వు వెళ్లలేక పోయావా?'' సర్దుకుని ప్రక్కలో కూర్చున్నాడు.

''ఒకసారా, రెండుసార్లా యీ అనుభవం! యీ సారి తప్పకుండా అలాగే చేస్తాను.''

''పోనీ సెకండ్ షోకి వెళ్దాం పద.''

అదెలాగూ జరిగేపనికాదు. మర్నాడు మళ్ళీ నైట్‌డ్యూటీ. రెండురోజులు వరుసగా నిద్ర పోతుంది. ఎలాగరా తను వద్దంటుంది కదా అని అంటున్నాడని గ్రహించి శ్యామల మాట్లాడకుండా వూరుకుంది.

''సినిమా గొడవ వదిలెయ్యండి. అసలు మీకు భార్యతో హాయిగా కొంచెం టైము గడపాలని ఉండదా? అందరూ మీలాగే హాస్పిటల్‌నే అంటుకుని కూర్చుంటున్నారా? తనే మళ్ళీ అడిగింది.

''నేనేం మనిషిని కాదనుకుంటున్నావేమిటి?'' రమణమూర్తి తేలికగా నవ్వడానికి ప్రయత్నించాడు.

''ముందు నాకు జవాబు చెప్పండి.''

''అందరిలాగ బాధ్యతలు క్రిందవాళ్లమీదకి నెట్టేసి యింటికి వచ్చేయాలంటే రావచ్చు. మరి అలా చెయ్యాలంటే నా మనసు ఎందుకో ఒప్పుకోదు.

''నన్ను ఏడిపించడానికి మీ మనసు ఒప్పుకుంటుంది. నా అవసరాలు, కోరికలు మీకు అవసరం లేదు. ప్రక్కమీదకి ఒరిగిపోతున్న భర్తవంక చిరాకు చూపింది.

''అబ్బ! ఒక పట్టాన వదలి పెట్టవు. నిద్ర వస్తోంది. పడుకునేప్పుడు లైటు ఆర్పెయ్యి. రమణమూర్తి ప్రక్కకి వత్తిగిల్లి ఆవలించాడు.

''మరి సెకండ్‌కి షో తీసుకు వెళ్తానని బడాయి కబుర్లెందుకు? ప్రసంగం తప్పించే నిర్లక్ష్యం చూసి మరీ మండిపోయింది కోపంతో.

''అన్నాను కాని నువ్వు వస్తానన్నావేమిటి? నేను పడుకుంటున్నాను.

శ్యామల మరింకేదో అనబోయింది అప్పటికే అతను నిద్రపోతున్నట్లు కళ్ళు మూసుకోటంచూసి నిట్టూర్పుతో బయటికి కక్కడానికి ప్రయత్నించి ఊరుకుంది.

*     *     *

మరునాడు రమణమూర్తి మధ్యాహ్నం భోజనానికి యింటికి వచ్చేసరికి ఎవరో అపరిచిత వ్యక్తి శ్యామలతో మాట్లాడుతున్నాడు కూర్చుని.

''అదిగో తనువచ్చారు'' శ్యామలనవ్వుతూచూసింది.

రమణమూర్తి ఎవరా అన్నట్లు చూస్తూ దగ్గరగా వెళ్లాడు.

''నేను చెప్పిన వర్ణన సరిపోయిందారేదా? సరిగ్గా చూడు. శుద్ధ బుద్ధావతారం. ప్రపంచం అంటే ఏమిటో తెలియదు హాస్పిటల్, రోగాలు తప్ప'' శ్యామల భర్తని చూపిస్తూ మరింత నవ్వింది.

వచ్చిన వ్యక్తి యిబ్బందిగా చూసాడు శ్యామల పరిచయంచేయకపోవటంచేత. రమణమూర్తి కూడా సందిగ్ధంగా చిన్న చిరునవ్వు మాత్రం అరువు తెచ్చుకుని నిలబడిపోయాడు

చివరికి వచ్చినతనే లేచి పరిచయం పూర్వకంగా నవ్వుతూ చేయందించాడు. ''నా పేరు జగన్నాథం, శ్యామల, నేను చిన్నప్పుడు బాగా స్నేహితులం''

''వో కూర్చోండి ఎప్పుడు వచ్చారు?'' రమణ మర్యాదగా అడిగాడు.

''నేను నాలుగు సంవత్సరాలనుంచి యిక్కడే

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాల్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL



ప్రకటన

వయస్సు 19 సంవత్సరాలు, గవళ్ల వార్లు (గౌడ Gouda) సభ్యత,సంస్కారం గల — ఉన్నత కుటుంబంలోని — ఇద్దరు అందమైన అమ్మాయిలు — సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్లో — (పాలిటెక్నిక్ B. Sc. ఫైనల్లో — ఉన్నారు. వీరికి తగిన వరుళ్లు కావలెను. వివరములకు:

బాక్సు నెంబరు 510, C/o ఆంధ్ర పత్రిక వారపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాస్-1



తెల్లమచ్చలు


మా మందు వాడడం ప్రారంభించిన మూడవ నాటికే మచ్చల రంగు మారగలదు. ప్రచారం కొరకు ఒక సీసా ఉచితముగా యిస్తాము. వెంటనే వ్రాయండి.

GREEN PHARMACY,
9. P. O. Katrisarai (Gaya)



వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్

రు. 320/- విలువగల ప్రపంచ ఖ్యాతి పొందిన "విండ్సర్ హిటచి" 3 బ్యాండ్ ఆగ్ వరల్డ్




పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలసరి వాయిదాలపై రు. 10/- చొప్పున చెల్లించి పొందండి. ప్రతి గ్రామానికి, నగరానికి పంపబడును.

S ss T levision Co (AP-10)
P. O. Box 1320, Delhi-6.


# సంస్కారానికి...

ఉంటున్నాను" జగన్నాథం యీసారి స్థిమితంగా కూర్చున్నాడు.

శ్యామల జవాబు చెప్పింది. "అసలు నేను చూసే ఆరేళ్లవుతోంది. యివాళ అకస్మాత్తుగా కలిసాడు. చాలా రోజులయిందికదా అని క్లబ్బు మెంబర్ల ముఖాలు దర్శించినద్దామని బయలు దేరాను. బస్ సాప్‌లో నా ప్రక్కనే నిలబడ్డాడు. రెండుమూడు సార్లు నావైపు చూసి వూరుకున్నాడు. నాకుకూడా అనుమానం వేసి పేరడిగాను. అక్కడతో తెలిసిపోయింది. యింటికి లాక్కుని వచ్చాను."

"బాగుంది" రమణమూర్తి పొడిగా నవ్వాడు.

"మనిషి మారాడు. దానికితోడు గాగుల్స్. వెంటనే గుర్తుపట్ట లేక పోయాను. అసలు మేము ఆఖరిసారి ఎలా విడిపోయామో చెప్పనా!" ఉత్సాహంగా అడిగింది.

"నీ అబ్బాయిని చూపిస్తానన్నావు" జగన్నాథం మధ్యలో అన్నాడు.

"చాలా సేపైంది. నిద్రపోతున్నాడు. మనకథ చెప్పనీ అడ్డురాకు" శ్యామల భర్తవైపు తిరిగింది.

రమణమూర్తికి ప్రసంగం అంతగా ఆసక్తి కలిగించకపోయినా తప్పలేదు. చెప్తున్నట్లు చూసాడు.

"మన పెళ్లి ముందు, మేమూ, వీళ్లూ ప్రక్క ప్రక్కన అయిదారు సంవత్సరాలు ఉన్నామన్నమాట. హైస్కూల్వరకు కలిసే చదువుకున్నాం లెండి. తరువాత నేను ఉమెన్స్ కాలేజీలో చేరిపోవటంచేత ఎక్కువగా కలిసేవాళ్లంకాదు. ఒక యేడాది మామూలుగా తరువాత ఒకరోజు ఏమయిందంటే....." శ్యామల ఒకసారి గలగలానవ్వి జగన్నాథం వంక చూసింది.

అతను తలవంచుకుని ఎటోచూస్తూ కూర్చున్నాడు.

"నేను ఒంటరిగా ఉన్న సమయం చూసి నా దగ్గరకొచ్చాడు. మీరు చెప్తే నమ్మరుకాని గుభాలున మోకాలిమీద వంగి అచ్చం రోమియోలాగ చెయ్యి పట్టుకుని నిన్ను ప్రేమిస్తున్నానన్నాడు" ఒక్కగుక్కలో చెప్తూ నవ్వాపుకో లేక పోతోంది శ్యామల.

"ఆరోజు ఏమూడ్లో ఉన్నానో మరి రెండో చేత్తో చెంప చెళ్లుమనిపించి వేదవ్యాసులు వెయ్యకు అనేసి యింటికి వచ్చేసాను. మరునాడు నాకు తెలిసింది అంతకుముందే జగన్నాథం అమ్మా, నాన్న మావాళ్లని వచ్చి అడిగి మామూలుగా అలాగేఅనిపించుకుని వెళ్లారుట. తరువాత అమ్మ అడిగింది నీకిష్టమేనా అని అడిగింది. నాకు సిగ్గుగా మతిపోయింది. వారంరోజులు జగన్నాథంకోసం తిరిగాను పొరపాటయిపోయిందని చెప్దామని.

అప్పటికే తను యింట్లో నన్ను చచ్చినా చేసుకోనని చెప్పేసి ఎవరో బంధువుల వూరికి వెళ్లిపోయాడు. తరువాత నేను మళ్లీ యితనే చూడటం. పాపం పెళ్లిముందనో వెర్రిగా ఉంటుందని తను తాపత్రయపడితే కథ అడ్డం తిరిగింది."

ఈసారి రమణమూర్తికి మనస్ఫూర్తిగా నవ్వు వచ్చినా జగన్నాథం సిగ్గుపడతాడని ఊరుకున్నాడు.

"మీ ఫామిలీ యీ ఊళ్లోనే ఉన్నారా?"

"నాకింకా వివాహం కాలేదండీ."

"పాపం భగ్న ప్రేమికుడు. నన్ను తప్ప ఎవరినీ చేసుకోకూడదనుకున్నాడేమో!" శ్యామల నవ్వుతూనే అంది.

"అంతగా గర్వపడకు. నేను నీతో అలా చెప్పలేదు కదా. యింతకీ అది కారణంకాదు" జగన్నాథం చొరవగా అన్నాడు సిగ్గుపడుతూనే.

కొంచెంసేపు మాట్లాడి చివరికి రమణమూర్తి లేచాడు. "శ్యామలా! నాకు నిద్రవుతుంది."

"తనకి ప్రొద్దున్నే భోజనం అలవాటుట. అడిగితే అయిపోయిందన్నాడు." శ్యామల భర్త చూపు అర్థం చేసుకుంది.

"అయితే మరోకరోజు తప్పకుండా రావాలి."

"అలాగే".

"మీరు కూర్చోండి. నేను వడ్డించుకుంటాలే" రమణమూర్తి ఒకసారి జగన్నాథం వంక చూసి లోపలికి నడిచాడు. కాళ్లు, ముఖం కడుక్కుని వచ్చేసరికి శ్యామలవంటగదిలో అన్నీ అమరుస్తోంది.

"అతన్ని ఒక్కణ్ణి వదిలేసి వచ్చావు. బాగుండదేమో".

"పర్వాలేదు. నాని లేచాడు. వాణ్ణి ఒళ్లో వదిలేసాను. బోలెడు కాలక్షేపం."

"సరేలే, బటలు తడుపుతాడు. అన్నీ దగ్గరగా ఉంచి నువ్వెళ్లు." కూర్చుంటూ అన్నాడు.

రమణమూర్తి భోజనంచేసి వచ్చేసరికి జగన్నాథం కొంచెం వాతావరణంకి అలవాటు పడ్డట్లు చురుకుగా మాట్లాడుతున్నాడు.

"వాడిని యిలా యివ్వండి" రమణమూర్తి కొడుకుని అందుకుని కూర్చున్నాడు.

"అప్పట్లో శ్యాము.... శ్యామల చాలా దుడుకుగా, అల్లరిగా ఉండేదండీ" జగన్నాథం సర్దుకున్నాడు. రమణమూర్తి గమనించనట్లుగా కొడుకుని ఆడిస్తూ ఒకసారి నవ్వాడు.

"యిప్పుడు కాదనుకుంటున్నావేమో, పూర్వానుభవం గుర్తు తెచ్చుకుని జాగ్రత్తగా ఉండు" శ్యామల మాటలలో భర్త ప్రక్కనే ఉన్నాడని జంకు ఏమాత్రమూ కనపడలేదు.

జగన్నాథం మాత్రం రమణమూర్తి వంక పరిశీలనగా చూసాడు. రమణమూర్తికి అర్థమయింది. ఒకక్షణం తర్వాత అన్నాడు. "మీ స్నేహితురాలు మనసులో ఏదీ దాచుకోదు. ఆ తత్వం నాకు చాలా యిష్టం."

శ్యామలకి ఆ మాటల అవసరం ఏమిటో అర్థం కాలేదు. "యిందులో దాచవలసింది ఎవరికిమాత్రం ఏముంది?"

జగన్నాథం సంభాషణలో తన ఐక్యం లేనట్లు మౌనంగా చూస్తూ కూర్చున్నాడు.

"ఉండకూడదనే నేనూ అనేది."

తరువాత జరిగిన సంభాషణలో రమణమూర్తి, జగన్నాథం ఒకరి గురించి మరొకరు చాలా తెలుసుకున్నారు.

"ఈ వూరు వచ్చిన ఆరునెలలనుంచి తెలిసినవాళ్లు ఎవరూ లేరని గొడవచేస్తుంది. యింక నా బాధ తీరింది." రమణమూర్తి చేతులలో నిద్రపోయిన కొడుకుని మంచంమీద పడుకోబెట్టి వచ్చాడు.

"సులువుగా అనేసారు. నామీద పడుతున్న యీ

భారం అంత సులభంగా మోయగలిగింది కాదను కుంటున్నాను" శ్యామల అతినాటకారితనం, స్వభావంలో హడావుడి ఉద్దేశించి వెటాకోళంగా జవాబిచ్చాడు జగన్నాథం.

"మరి చిన్నప్పటి స్నేహితులు కదా. ఆమాత్రం కష్టం తప్పదు" రమణమూర్తి నవ్వుతూ టైము చూసుకుని లేచాడు.

"యిప్పుడు యిన్ని చెప్తున్నావు. మరి ఆరోజు అన్నీ ఆలోచించకుండానే నన్ను ప్రేమిస్తున్నానని అనుకున్నావా?" శ్యామల ప్రశ్నకి జగన్నాథం యిబ్బందిలో పడిపోయాడు. ఆమెభర్త ఎదురుగా పాత ప్రసక్తి తీసుకురావటం అతనికి ఏమాత్రం ఇష్టంలేదు. రమణమూర్తిమీద ఆ మాటలు ప్రభావం ఎలాగుంటుందోనని భయపడ్డాడు.

శ్యామల మాటలలో భోళాతనం మీద ఎంత విశ్వాసం ఉన్నా ఆనాటి ఆమె ప్రవర్తన రమణమూర్తికి సంస్కారపు లోతులకి అతీతమయిన చోట హృదయంలో ఒకమూల తాత్కాలికంగా చీపురుముల్లు గుచ్చినట్లనిపించి వేమో కాని పైకి మాత్రం మామూలుగా ఉండిపోయాడు.

"నేను మళ్ళా హాస్పిటల్‌కి వెళ్ళిపోవాలి. మీరు తరచు తప్పకుండా వస్తుండాలి శ్యామలకోసమయినా. నేనెక్కువగా యింట్లో గడపడానికి వీలుండదు. నన్ను రోజూ సాధిస్తూ ఉంటుంది."

అనేసి రమణమూర్తి వెళ్ళిపోయాడు.

తరవాత నెలరోజులలో జగన్నాథం చాలాసార్లు వచ్చాడు. రెండుమూడుసార్లు బయటకి తిరగడానికి సినిమాలకి ముగ్గురూ కలిసి వెళ్ళారు.

ఆరోజు ఆదివారంకావటంచేత జగన్నాథం కారులో గండిపేట వెళ్ళారు.

"నీకు వయస్సెంత యిప్పుడు?" శ్యామల అడిగింది.

జగన్నాథం గడ్డిలో వెల్లకిలా పడుకుని మోచేతులమీద సగం ఆనుకున్నాడు.

"నువ్వు అడగబోయే తరువాత ప్రశ్ననాకు తెలుసు." మెల్లిగా అన్నాడు.

"జవాబు చెప్పండి. నేనుకూడా అదే ప్రశ్న అడగాలనుకున్నాను" రమణమూర్తి కొడుకుని భార్య కందించాడు.

"నాకిష్టం లేదు."

"ఎందుచేత?" శ్యామల అడిగింది.

"చెప్పటం యిష్టం లేకపోతే బలవంతంలేదు" రమణమూర్తి సున్నితంగా అడిగాడు.

'చెప్పడం యిష్టంలేకకాదు. వివాహానికి అయిష్టతకి నేను చెప్పే కారణం మీకు నచ్చదని నా భయం"

'చెప్పకుండానే మీకు నచ్చదు అనేది బాగాలేదు. శ్యామల అంది.

ఊరికి చాలామైళ్ళ దూరంలో ఉండటం అక్కడ చాలా ప్రశాంతంగా అడవి మధ్యలో ఉన్నట్లుంది. ఆ ప్రాంతంలో ఏవో మూడు నాలుగుయిళ్ళు కూడాలేవు. ఆదివారం మామూలాన యిలాగే చూడటానికి వచ్చిన వాళ్ళు మరో రెండు గుంపులున్నాయి. ఒకరినొకరు బాగా దూరంగా కూర్చున్నా అప్పుడప్పుడు నూతిలోనుంచి వస్తున్నట్లు మాటలు వినపడుతున్నాయి. మధ్యలో ఉండుండి పక్షుల కిచకిచలు మాత్రం అందంగా వినపడుతున్నాయి.

"నాకు మన వివాహ వ్యవస్థలో నమ్మకంలేదు" లేచికూర్చుని జగన్నాథం చేతులు దులుపుకున్నాడు.


రమణమూర్తి ఒకసారి ఆశ్చర్యంగా కనులు టాటించి మళ్ళా తనకలవాటయిన మవునంలో జారిపోయాడు.

"నువ్వు అప్పటికీ, యిప్పటికీ చాలా మారిపోయావు" శ్యామల చేతులతో కొడుకుని గుండెలకి దగ్గరగా చేర్చుకుంది.

"నిజమే. అమ్మా, నాన్నా పోయిన తరువాత ఒంటరి జీవితంలో నేను చాలా మారాను మానసికంగా. కాని యీ మార్పుకి నేను విచారించటం లేదు".

అయిదు నిముషాలు ఎవరూ మాట్లాడలేదు.

"మీకు స్త్రీమీద నమ్మకం పోయిందా?" చివరకి రమణమూర్తి యథాలాపంగా ప్రేళ్ళతో చిన్నగడ్డి

Sam 110-1-h

# సంస్కారానికి...

కళ్లు పెరుకుతూ అడిగాడు.

"నాతో వాదించాలనుకుంటున్నారా?" జగన్నాథం నవ్వాడు.

"ఏమో నాకు అలా అనిపించింది. మీ వూహలన్నీ వుత్సాహంగా ఉంటాయి. తెలుసుకోవడం నా కిష్టమే. ఏమీ అనుకోకపోతే చెప్పండి."

"చెప్పాం. నాకు వినాలనివుంది" శ్యామల కూడా ఉత్సాహంగా అంది.

జగన్నాథం ఆలోచించి మాట్లాడడానికి కొంచెం సమయం తీసుకున్నాడు. "నాకు స్త్రీ అంటే నమ్మకం పోయిందాదు. నిజానికి స్త్రీ పక్షమే నేను. మన సమాజ వ్యవస్థలో వారికి ఎక్కువ అన్యాయం జరుగుతోంది. వివాహం ద్వారా స్త్రీ పురుషులు యిద్దరూ తమ స్వాతంత్ర్యం పోగొట్టుకుంటున్నారని నా అభిప్రాయం."

"స్వాతంత్ర్యం అంటే"

"అన్ని రకాలుగానూ, మన వివాహాలు ఎలా జరుగుతున్నాయి. ఒక్క కోరికతో వ్యక్తిని సర్వస్వం వదిలేసేసుకుని వివాహానికి ఒప్పుకుంటున్నారు. వివాహం అంటే మన వ్యవస్థలో జీవితాంతం ముడిపడే కాంట్రాక్టు. ఇష్టంగా తప్పించుకోడానికి ఎవ్వరికీ అవకాశం లేదు. అలా జరిగి నా సంఘం మహారుగా ఆ వ్యక్తిని ఒప్పుకోదు. యిప్పుడిప్పుడు కొంచెం అయినా స్త్రీకి తనకు కావలసిన పురుషుడిని ఎన్నుకోవడంలో పురుషుడికి ఉన్న అవకాశాలు లేవు. అది మొదటి అన్యాయం. ఒకవేళ వివాహానంతరం వాళ్లు విడిపోవలసి వచ్చినా స్త్రీకి తిరిగి వివాహం చేసుకునే అవకాశాలు పురుషులకంటే తక్కువ. అందుచేత స్త్రీకి అన్యాయం జరుగుతోందని అంటున్నాను" జగన్నాథం ఆగి వూపిరి పీల్చి మళ్లీ అన్నాడు. "స్త్రీ పక్షంగా ఆలోచిస్తే వివాహం ఒక పెద్ద లాటరీ అయిపోయింది."

శ్యామల కళ్లు విచిత్రంగా పెద్దవి చేసి వింటోంది.

"మీరనేది వివాహం జరిగే పద్ధతిలో లోపం ఉందని" రమణమూర్తి మాట పూర్తి చేసేలోగానే అందుకున్నాడు జగన్నాథం.

"అది లోపమని అనుకున్న తరువాత ఎక్కడయినా ఒకటే, వ్యవస్థ కూలిపోడానికి. అందుచేతనే యీ వివాహ వ్యవస్థలో స్త్రీ పురుషులు సుఖపడటం లేదని నా నమ్మకం."

"సుఖం అనేది నిర్వచించలేము కదా. వ్యక్తుల తత్వాన్ని అనుసరించి ఉంటుంది. సర్దుకు పోగలిగిన స్వభావం ఉంటే తాత్కాలికంగా అసంతృప్తి కలిగినా తరువాత సుఖపడవచ్చు. అప్పుడు ఆ కొన్ని అసంతృప్తి క్షణాలు కూడా మరచిపోతారు."

"సర్దుకుపోవడం ఎందుకు రావాలి? సంఘం మన స్వాతంత్ర్యాన్ని అరికట్టడమే కదా!"

"సంఘం కాదు. మనని మనమే అదుపులో ఉంచుకోడంలో తప్పులేదు. భార్యాభర్తలకి ఒకే మనసు రెండు శరీరాలు అయినప్పుడు ఒకరు హెచ్చు మరొకరు తగ్గు ప్రశక్తివుండదు.

"అది సాధించడానికే యీ లోపాలు అడ్డం వస్తున్నాయంటాను."

"మీరూహించే ఆసుఖం ఏమిటో నాకు అందటం లేదు ఆలోచనకి. నేనూ శ్యామల మరి సంతోషంగానే ఉన్నాం యింతవరకూ."

"వద్దు వ్యక్తుల ప్రసక్తి తేకండి. ప్రమాదం ఉంది. అయినా ఆ విషయం వాదించడానికి నాకు మీ ఆంతరంగిక ప్రపంచంలో స్థానంలేదుకదా! ఎప్పుడో ఒకప్పుడు మీరు ఈ వివాహానికి చింతించని క్షణాలు ఉండకపోవని నా నమ్మకం."

"కేవలం తాత్కాలికం అని అంటున్నాను."

"అదిచాలు."

శ్యామలకి జగన్నాథం మాటలలో నిగూఢంగా సత్యం ఉన్నట్లనిపించింది.

అతను మళ్లా అన్నాడు. మనందరికి సహజమయిన నైజం. ఎల్లప్పుడూ జీవితం ఒకలాగే ఉంటే విరక్తి కలుగుతుంది. మన జీవితపు నడక యిలా ఉంటుందని ఫార్ములాలా ముందే తెలిసిపోతే అందులో నాకు ఆసక్తి పోతుంది. ఎవరికయినా అంతరంగంలో అంతే."

"యింక కొంచెం తిన్నగా చెప్పు నీ భావం" శ్యామలకి కొంచెం అర్థమయి మరికొంచెం కాలేదని అనిపించింది.

"ఏముంది? మానవ నైజం అనుక్షణం మార్పు కోరుతుంది. ప్రతిరోజూ మార్పు కోరుతుంది. ప్రతిరోజూ ఒకే తిండి తినలేము. అలాగే ఎప్పుడూ ఒకే వ్యక్తులు పరిసరాలు, వాతావరణం....." జగన్నాథం పూర్తి చేయలేదు.

"అంటే స్త్రీకి ఒకే భర్త, పురుషుడికి ఒకే భార్య అనేది వారి సహజమయిన ప్రకృతినైజంలో సరిపోదనా నీ భావం?" జగన్నాథం ఆలోచనల ఎల్లదీపం దాటి ప్రమాదం దిశగా పరుగెడుతున్నట్లు అనిపించింది. రమణమూర్తికి.

"మీరు చాలా తిన్నగా చెప్పారు." జగన్నాథం తేలికగా నవ్వి అన్నాడు. "నిజమే, నా ఉద్దేశ్యం సరిగా అంతే. వివాహం అయినతరువాత మీరే ఆలోచించండి. చాలా కొద్దిమంది మీరు చెప్పిన ఒక స్త్రీ, ఒక పురుషుడు అన్నదానికి కట్టుపడి, సంఘానికి భయపడి తమ మనసులో నైజంని అస్వాభావికం, తప్పు అని నిర్ణయించి తమనితాము మోసగించి అన్యాయం చేసుకొంటున్నారు.

యిష్టంలేని చాలామంది యీ కట్టుబాటును తమ మీద బలవంతంగా మోపిన సమాజం నిరంకుశత్వం నుంచి తెలివిగా తప్పించుకుని సంఘంని మోసగిస్తున్నారు పైకి తెలియకుండా.


"మీ అభిప్రాయం మొత్తంమీద ఏకీభవించక పోయినా చివరిమాటమాత్రం అక్షరాలా నిజం" రమణమూర్తి నవ్వి అన్నాడు.

"అందులోకూడా పురుషుడు ఎక్కువ అవకాశాలు పొందుతున్నాడు" ఈసారి శ్యామల కలుగజేసుకుని గట్టిగా అనేసింది నవ్వుతూ.

ఎంచేతనో తనకీ భార్యకీ మధ్యనున్న అసంఖ్యాకమయిన అనురాగపు బంధాలలో ఒకటి బలవంతంగా ఎవరో తెంపేసినట్లు బాధపడ్డాడు రమణమూర్తి. మొదటిసారిగా జగన్నాథం అంటే అతనికే అర్థం కాని భావం ఒకక్షణం హృదయంలో దోబూచులాడింది.

బలవంతంగా మనసులో ఆలోచన కడిగేసి అన్నాడు. "మీరెంత చెప్పినా సమాజం, వివాహవ్యవస్థ లేనిది స్త్రీకి రక్షణలేదు."

"నిజమే కొంతవరకు, కాని ప్రతిఫలంగా సమాజం హెచ్చుత్యాగం కోరుతోంది. కేవలం తమ ఆలోచనా స్వాతంత్ర్యం సమాజానికి అర్పించేసి సమాజం నిర్ణయించినవే సరయినవి అని అనుకున్నవారే వివాహ వ్యవస్థలో ఆనందం పొందగలుగుతున్నారు. మిగిలినవారు స్వతంత్రంగా తమకు కావలసినదేదో



తెలిసికోగలిగినా సమాజానికి భయపడి చేయలేక, చివరికి తాము నీతిగా బ్రతుకుతున్నామనే కృత్రిమపు సంతృప్తి నీడలో తలదాచుకుంటున్నారు."

"కట్టు బాట్లు, డిసిప్లిన్ లేనిదే ఏ వ్యవస్థా నడవదు."

"అందువల్ల మానసిక వ్యభిచారం పెరుగుతోంది. అదిమాత్రం సంతోషించతగ్గ విషయమా?" జగన్నాథం కొంచెం ఆవేశపడ్డాడు.

"కాదు, కాని అది అల్పసంఖ్యాకుల బలహీనత".

"అక్కడే మీ అభిప్రాయానికి నేను అంగీకరించను. అది అల్పసంఖ్యాకుల లోపంకాదు. అధిక సంఖ్యాకుల మనసులోని వచ్చి కోరిక."

రమణమూర్తి మాట్లాడలేదు. అస్తమిస్తున్న సూర్యుడినుంచి వస్తున్న రాగరేఖలు చూస్తూ వూరుకున్నాడు. పక్షుల గుంపులు నీటికి దగ్గరగా ఎగిరిపోతున్నాయి అందంగా.

"వివాహ వ్యవస్థలేని సంఘం ఎలా ఉంటుందో చెప్పండి పోనీ." అడిగాడు.

"ఏమో! నాకూ తెలియదు. నేను వూహించలేను. ప్రస్తుత పరిస్థితిలో ఏదో విధంగా మార్పు రావాలని నా కోరిక. మనందరి సహజమయిన ప్రకృతి పయిటికి రావాలి. అటువంటి సమయం మనం వూహించగలిగే భవిష్యత్తులో రాదు. ఆమార్పు ఎటువంటిదో, ఎలా ఉండాలో నేను చెప్పగలిగినంత గొప్పవాణ్ణి కాను. నా అభిప్రాయాలతో బాహ్యంగా మీరు ఏకీభవించేరోజు నేను బ్రతికుండగా రాదుకాని యిప్పుడు ప్రపంచంలో వస్తున్న మార్పులనిబట్టి ఆరోజు ఎప్పటికయినా వచ్చితీరుతుందని నమ్మకం కలుగుతోంది." జగన్నాథం నిర్లిప్తంగా అన్నాడు.

రమణమూర్తి మరేమీ అనకుండా వూరుకున్నాడు.

"అబ్బ! నీ తలలో యిన్ని ఆలోచన లున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది." శ్యామల నవ్వింది.

"హ్యూమన్ సైకాలజీ పుస్తకాలు చాలామంచివి సంపాదించుకున్నాను" జగన్నాథం కూడా నవ్వాడు.

"యింక బయల్దేరవచ్చేమో." శ్యామల కొడుకుని ఒడిలోనుంచి భుజంమీదకి మార్చుకుంది.

యింటికివచ్చేసరికి ఆకాశంలో నక్షత్రాలు బయటపడ్డాయి. యిద్దరినీ యింటి దగ్గరదించి జగన్నాథం వెళ్లిపోయాడు.

రాత్రి భోజనాలు అయిన తరువాత పనులు పూర్తిచేసుకుని శ్యామలవచ్చేసరికి రమణమూర్తి వెల్లకిలా తలక్రింద చేతులు అమర్చుకుని చీకటిలో పడుకున్నాడు.

"యింకా ఆ విషయమే ఆలోచిస్తున్నారా?" శ్యామల భర్త ప్రక్కలోనుంచి నిద్రపోయిన కొడుకుని వేరే మంచంమీద పడుకోబెట్టింది.

రమణమూర్తి నవ్వి వూరుకున్నాడు.

"అబ్బ! పచ్చి కమ్యూనిస్టులాగ మాట్లాడాడు కదూ."

'జగన్నాథం పైకి కనబడని వ్యక్తిత్వం, దాగివున్న సుడిగుండంలా దగ్గరకి వెళ్లినవారిని తనలో కలిపేసుకుంటుంది.' రమణమూర్తి మనసులో అనుకున్నది పైకి అనడానికి భయపడ్డాడు.

"స్వతంత్రంగా ఆలోచించే ప్రతివాడినీ కమ్యూనిస్టు అనడం పొరపాటు. అతని మాటలలో భావ విప్లవం ఉందికాని ఎకు బాగా నచ్చాడు." రమణమూర్తి సంస్కారపు ముసుగు తెరికగా అబద్ధమాడింది.

"వింటున్నంతసేపూ మాత్రం తను చెప్పేది నిజమనిపించింది. తన మాటలలో ఆ ఎఫెక్టు ఉందికదూ" శ్యామల ఆలోచిస్తూ అంది.

"ఊఁ అదే నా భయం" ఒకక్షణం ఆగి భార్యను తనలో కలిపేసుకోవాలన్నంత ఆవేశంతో దగ్గరగా హత్తుకున్నాడు. "శ్యామలా! నువ్వే నా సర్వస్వం."

ఆమాటలు అర్థంకాలేదు సరికదా ఎన్నడూ ఎరగని భర్తలోని యీ మనస్తత్వం శ్యామలకి ఆశ్చర్యం కలిగించింది.

రమణమూర్తి కూడా తన మాటలలోని అస్వాభావికతను వెంటనే గుర్తించి వెంటనే చేతుల పట్టు సడలించి ప్రక్కకి తిరిగి పడుకున్నాడు మవునంగా.

* * *

"ఏమిటిలా వచ్చావు?" తలుపుతీసి చూసి జగన్నాథం నవ్వాడు.

"అంత ఆశ్చర్యం ఎందుకు? రాకూడదని నిషేధమేశ్యామా?" శ్యామల తిన్నగా లోపలికివచ్చి కూర్చుంది.

"మరి యిన్నాళ్ళుగా రాలేదుకదా! అందులోనూ ఒంటరిగా."

"నువ్వంటే నాకు భయంలేదని ఎప్పుడో చెప్పాను" సోఫాలో వెనక్కి వాలి కూర్చుని అంది.

"మీ అబ్బాయినేం చేసావు?" మరొక కుర్చీలో నిండుగావున్న పేపర్లు తీసివేసి తనుకూడా కూర్చున్నాడు.

"నిద్రపోతున్నాడు. పనిమనిషికి అప్పచెప్పాను. ఎండ! వాడిని తీసుకువస్తే వాడికీకష్టం. నాకూ శ్రమ."


**లాభదాయకం, అధునాతనం అయిన చిన్నతరహా**
**కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.**

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయ పరిశ్రమగా కాని లఘు పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు '**అధునాతన కుటీరపరిశ్రమలు**' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యెన్నో విషయాలు దీన్లో వున్నాయి. 960 పుటలు; 350 బొమ్మలు; గుడ్డబైండ్ ప్రతిధర రూ. 15-50, తపాల ఖర్చు రూ. 2.00 ఇతర ప్రతులు : ఇంగ్లీష్, మరాఠీ రూ. 15-50; హిందీ రూ. 16-00. గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ 13.

**COTTAGE INDUSTRY (AWJ-85) P. B. 1262. Behind Recruiting office**
**Near Red Fort, Subhash Marg Crossing, Delhi-6. Telephone: 262835.**



పరిమళ

**బ్రాహ్మి హేర్ ఆయిల్**



సున్నితముగా పరిమళం చేయబడిన ఈ ఆయుర్వేద హేర్ ఆయిల్ మెదడును చల్లపరచి, ఉపశమన గలిగించును. క్రమమైన బ్రాహ్మి హేర్ ఆయిల్ వాడకం మెదడుకు కలుగు అలసటను తొలగించి, హాయిగా నిద్రపట్టించును. ఆరోగ్యమైన కురులు పెరుగుటకు తోడ్పడును.





బెంగాల్ కెమికల్

కలకత్తా
బొంబాయి
కాన్పూరు

పదినిముషాలు ఏదో మాట్లాడిన తరువాత జగన్నాథం పనివాడిని పిల్చి డ్రింకులు తెమ్మని డబ్బులిచ్చి పంపాడు.

"ఈ యింట్లో ఆడవాళ్లు లేకపోవడంవల్ల అతిథి మర్యాదలుకూడా నేనే చూసుకోవాలి."

"ప్రస్తుతానికి లేరు. ఎప్పటికీ ఉండరా?"

"ఏమో! ఎవరు చెప్పగలరు?"

"సరిసరిగా నీ అభిప్రాయాలతో ఏకీభవించే స్త్రీ లభిస్తే?"

జగన్నాథం జవాబు ఇయ్యలేదు. "మా యిల్లు చూపిస్తాను రా" లేచి నిలబడ్డాడు.

శ్యామల చుట్టూచూస్తూ అంది. "బాగా పెద్దిల్లు.

"బిజినెస్ బాగా ఉన్నప్పుడే కొనాలని కొనేసాను ఉన్న డబ్బంతా పెట్టి.

"యిప్పుడెలా ఉంది?


ఉచితం! ఉచితం!! ఉచితం!!!

# తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు యెర్ర అమచ్చల రంగు, మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుప్పైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొఱకు 1 సీసాయిందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Jawahar Chikitsa Kendra
P.O. Katrisarai (Gaya)


# సంసారానికి...

"పర్వాలేదు. నా జీవితానికి కరువుండదు.

"యిదేమిటి? లైబ్రరీ యిూ? అబ్బ! యిన్ని పుస్తకాలు సేకరించావని తెలిస్తే రోజూ వచ్చే దాన్ని" శ్యామల ఆశ్చర్యపోయింది.

"యిక్కడికి రానక్కరలేదు. నీక్కావలసినవి ఏకంగా పట్టు కువెళ్లు.

ఏదో పుస్తకం తిరగేస్తూ మధ్యలో ఆగిపోయింది. "నేనంటే అంత భయపడి పోతున్నావేమిటి? ఒకక్షణం తరువాత అన్నాడు. "యీ సమాజంలో నువ్వు వివాహితవు.

"నాకు తెలియని విషయం కాదు. శ్యామల మౌనంగా ఉండిపోయి తరువాత మెల్లిగా అంది. జగన్నాథం మరేమీ మాట్లాడకుండా హాల్లోకి నడిచాడు.

"ఆరోజు బాగా మాట్లాడావు. నువ్వు చదివిన పుస్తకాలు నాకు కూడా యియ్యి.

ఖాళీఅయిన డ్రింకుబాటిల్ బల్లమీద పెడుతూ జవాబిచ్చాడు. "మరొక విషయం ఏదయినా మాట్లాడితే నాకు సంతోషంగా ఉంటుంది.

"మరీ చిన్ని పాపాయినిచేసి మాట్లాడకు. నేను కూడా ఆలోచించగలనన్న సంగతి మరచిపోకు.

"సరే అయితే ఏ ఉద్దేశంతో అన్నావు చెప్పు" జగన్నాథం సూటిగా ప్రశ్నించాడు.

"మాట్లాడిన పద్ధతి బాగుందని అన్నాను కాని నీ భావాలన్నీ వచ్చి నిజం అనలేదుగా. జగన్నాథం వూరుకున్నాడు.

"నువ్వన్నట్లు నీ అభిప్రాయంతో బాహ్యంగా ఏకీభవించే వ్యక్తి యీ కాలంలో ఉండడు. శ్యామల మళ్ళీ అంది.

"బాహ్యంగా అన్న మాటవెనుక దాక్కుంటు న్నావా? జగన్నాథం ప్రశ్నించాడు.

"సరే నువ్వన్నట్లు మరొక విషయం ఏదయినా మాట్లాడితే నాకు సంతోషంగా ఉంటుంది."

"అది యిద్దరికీ శ్రేయస్కరం" జగన్నాథం నవ్వులో గర్వం తొణికిసలాడింది.

తరువాత గంటలో యిద్దరూ ఏవేవో మాట్లాడారు అర్థం ఉన్నవీ అర్థం లేనివీ. కొంతసేపటికి యిద్దరికీ తెలిసిపోయింది తాము అసహజంగా మాట్లాడుతున్నట్లు, దేనినుంచో తప్పించుకోడానికి ప్రయత్నించి వోడిపోయినట్లు.

"అబ్బ! బోరుకొట్టేసింది." మాట్లాడుతూ మధ్యలో విసుగ్గా ఆగిపోయింది చివరికి శ్యామల. నాకూ తెలుసు అని మాత్రం అన్నాడు జగన్నాథం.

యిద్దరూ మౌనంగా వుండిపోయారు.

చివరికి జగన్నాథం మెల్లిగా అడిగాడు. "నీ సంసారంలో నీకు అసంతృప్తి కలిగిందా?" శ్యామల ఆశ్చర్యపడినట్లు కనిపించలేదు. పైగా యిలాంటి ప్రశ్నకి ఎదురు చూస్తున్నట్లు జవాబు చెప్తేనే తన భారం తీరుతుందన్నట్లు నిశ్వసించింది. "నాకు తెలియదు. యిన్నాళ్లు నేను అసలు అటువంటి ప్రశ్నకి సమాధానం ఆలోచించవలసివస్తుందని అనుకోలేదు. కాని ఆరోజు నీ మాటలు విన్న తరువాత నా హృదయంలో ఏదో పురుగు దొలుస్తుంది అనిపిస్తోంది. నాయిష్టం అభిరుచి ఏమిటో నాకు అర్థం కావడంలేదు. నా ఆలోచనలని పంచుకోడానికి ఎవరయినా తోడు అవసరమనిపిస్తోంది" తలవంచుకుని అంది.

జగన్నాథం అదోకలా నిట్టూర్చి వూరుకున్నాడు.

"ఆయన ప్రపంచంలో నాకున్న స్థానం చాలా తక్కువ. నా అభిప్రాయం తప్పు కావచ్చు. నాకు తెలియదు. తన మనసులో నేనుకున్న స్థానంపై నాకు యిష్టం ఉండదు. నేనంటే తనకి పెద్ద అవసరం ఉన్నట్లు ప్రవర్తించరు. ఆయన ఎదురుగా ఉన్నప్పుడు నాని వారి మధ్యన ఉంటే నాకు తృప్తిగా యింకేమి అక్కరలేదేమో అనిపిస్తుంది. కాని లేనప్పుడు నా మనసు బాగా ఒంటరిగా అయిపోయినట్లుగా బాధగా ఉంటుంది." శ్యామల సంకోచం గానే చెప్పేసింది.


జగన్నాథం ప్రోత్సాహకరంగా తల వూపాడు చెప్పమన్నట్లు.

"తనకి నేనుకాక మరొకసాధారణ స్త్రీ ఎవరు భార్యఅయిఉండినా ఆయనయిలాగే ఉంటారు. నాకు మాత్రం యింకా గుర్తింపబడాలని ........ నేను చెప్పలేను" మధ్యలో ఆగిపోయింది.

"నీ భర్తనుంచి అధికంగా ఏం కోరుతున్నావు?"

"అదే నేను వూహించలేను. నాకే అర్థం కావడం లేదు. తనంటే నాకు ప్రేమలేకపోలేదు. కాని ఆయనకి పూర్తిగా దగ్గరికి చేరలేకపోతున్నాను. తను నాకు ఆ విషయంలో సహాయం చేయటంలేదు. ఆ మధ్యాహ్నం గండిపేట వెళ్లిన రాత్రి మాత్రం." ఆవాక్యం పూర్తిచేయకుండానే మళ్ళీ అంది. "యీ


ఆఖరికి...ఒక క్రొత్త శాస్త్రరీత్యా తయారైన ఫార్ములా



- గులిమిని కరగించును
- రోగములను నివారించును
- బాధను పోగొట్టును
- బాగుగా వినపడేలా చేయును

ధర రు. 2.90 + స్థానిక పన్నులు అదనము

శాస్త్రరీత్యా తయారుచేయబడినది నిషక్ తామరమందు ఇంకా యితర చర్మ వ్యాధులకు కూడ పనిచేస్తుంది

వినాలో మెటిమల క్రీమును తయారుచేయువారు

కొచ్చిన్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-26 — కొచ్చిన్-2.
అందరి కెమిస్టులవద్ద లభించును

డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్ గణపతి & కంపెనీ,
103/104, లింగి చెట్టి స్ట్రీట్,
పోస్ట్ బాక్సు నెం. 1986, మద్రాసు-1.

యూని-డ్రగ్ హౌస్, సింగపూరు-1
నుండి స్టాకులు పొందవచ్చును.

క్షణంలో నానుంచి తనకి పూర్తి తృప్తి ఉంది. నాకు ఏదో వెలితిగా అనుభవంలో పరిపూర్ణత లేదనిపిస్తోంది. నాకు తను సరియైన వ్యక్తి కాదేమో. నా మనస్తత్వం గ్రహించడానికి తను ఏనాడూ ప్రయత్నించలేదు."

"నువ్వు రమణమూర్తికి తగిన వ్యక్తివి కాకపోవచ్చుగా. తనుకూడా నీలాగే ఆలోచిస్తే" శ్యామల వెంటనే మాట్లాడలేదు. "నా ఆలోచనలు నన్ను భయపెడుతున్నాయి. నాలో ఏదో అసంతృప్తి ఉందని ఒప్పుకోడానికి కూడా సిగ్గుగా ఉంది." ఆమె మాటలు చాలా నీరసంగా వచ్చాయి. ప్రపంచం అంతటి నుంచి తనను దాచుకోవాలన్నట్లు ఎక్కడికో స్థిరం లేకుండా చూస్తూ అంది.

"శ్యామూ! నేను పొరపాటు చేశాను" జగన్నాథం మెల్లిగా అన్నాడు.

"లేదు లేదు నాగురించి నేను తెలుసుకునే అవకాశం నీమూలంగానే కలిగింది. ఎప్పటినుంచో నాలో యీ ఆలోచనలు బాధపెడుతున్నాయి. నీ మాటలవల్ల వాటి అర్థం ఏమిటో తెలుసుకోగలిగాను. అందుకు నేను బాధపడడంలేదు తలయెత్తి చూసి అంది.

"నీ ఆలోచనలన్నీ ఒకవైపుకే దారితీస్తున్నాయి. కేవలం నీ మనసు మార్పుకోరుతుందని నాభయం".

"ఒద్దు, నువ్వు నాతేమీ చెప్పొద్దు, నన్ను ఆలోచించుకోనీ" శ్యామల కంగారుగా అంది.

"శ్యామూ! యికమీద నువ్వూ నేనూ కలుసుకోవడం మంచిదికాదేమో. నీ మనసుకి విశ్రాంతి కావాలి. నన్ను చూస్తే అదినీకు లభించదని నాకు భయంగా ఉంది."

"నేను సక్రమంగా ఆలోచిస్తున్నానని నమ్మకం ఉన్నంతవరకూ ఏం జరిగినా వినను. నాకీసమయంలో పూర్తిగా ఆలోచించుకునే అవకాశం పోగొట్టకు. మంచి పుస్తకాలు యియ్యి, చదువుతాను."

"యిప్పుడేవద్దు. కొన్నాళ్లు ఆగు. తరువాత యిస్తాను. చదివినదంతా కొత్తగా ఉందికదా అని నమ్మకూడదు. నీ స్వంత ఆలోచనాశక్తి వదిలిపెట్టకుండా ఉండగలిగే స్థిరమయిన మనసు కావాలి. నీకు అదిలేదు ప్రస్తుతం."

శ్యామల వూరుకుంది. యిద్దరూ మవునంగా కూర్చున్నారు: పదిహేను నిమిషాలు.

"నేను వెళ్తాను" శ్యామల [illegible] లేచింది.

"నేను వచ్చి దిగబెడతాను" జగన్నాథం కూడా లేచి బట్టలు మార్చుకుని వచ్చాడు.

రమణమూర్తి కొడుకుని ఎత్తుకుని వీధిలో నిల్చున్నాడు. చీకటిపడుతోంది అప్పటికి. "వీడు గంటనుంచి గుక్కబట్టి ఏడుస్తున్నాడు"

శ్యామల ఒక్క ఉదుటులో నానిని భర్త చేతుల లోంచి అందుకొని హృదయానికి హత్తుకుంది.

"లోపలికి రండి" రమణమూర్తి ఆహ్వానించాడు.

"మళ్లా వస్తాను" జగన్నాథం నీరసంగా నవ్వి మెట్లు దిగిపోయాడు. శ్యామల వెనక్కి తిరిగి చూడకుండా లోపలికి వెళ్లిపోయింది.

* * *

"ఎన్నాళ్లకి వచ్చావు మళ్లా. శ్యామల ముఖం వికసించింది.

"ఎలా ఉన్నావు? జగన్నాథం చుట్టూ చూస్తూ కూర్చున్నాడు.

అతని ప్రశ్నకు జవాబియ్యకుండా అంది: "ప్రతి రోజూ నువ్వు వస్తావని చూస్తున్నాను. చివరికి రేపు నేనే వద్దామనుకుంటున్నాను. వూళ్లో లేవా?

"ఉన్నాను ముక్తసరిగా అన్నాడు.

"పోనీలే. యిప్పుడు అయినా వచ్చావు. ఒక క్షణం కూర్చో. డ్రెస్ చేసుకుని వస్తాను.

"ఎక్కడికి?

"తరువాత చెప్తాను. శ్యామల ఉత్సాహంగా లోపలికి వెళ్లిపోయింది. పది నిముషాల్లో పూర్తిగా ముస్తాబయి వచ్చింది.

జగన్నాథం ఆశ్చర్యంగా చూశాడు. "ఎక్కడికయినా బయటికి పోదాంపద. శ్యామల అంటూ అతని కుర్చీకి ఆనుకుని నిలబడింది.

"ఎక్కడికి?

"యీ మహానగరంలో ఎక్కడికయినా సరే షికారుకి పోదాంపోనీ.

జగన్నాథం ఏ నిశ్చయానికీ రాలేనట్లు చూశాడు ఏదో చెప్పబోయి చెప్పలేక ఆగిపోయాడు.

"నువ్వు ఎవరికి భయపడుతున్నావు? శ్యామల కొంచెం కోపంగా అంది.

"నేనెవరికీ భయపడను.

"అయితే నన్ను భయపెట్టడానికి ప్రయత్నించకు.

జగన్నాథం యింక మాట్లాడకుండా లేచాడు "అతను యింకో అరగంటలో యింటికి వస్తాడేమో.

"నా కోసం ఏనాడూ బెంగపెట్టుకోరులే. అయినా చీటీ వ్రాసి ఉంచాను. యింట్లో పని మనిషి ఉంది ఏమయినా కావలిస్తే. నిర్లక్ష్యంగా అంది.

"మరి నాని?

"తను వస్తారుగా చూసుకుంటారు. వూరంతా నాతో కూడా ఎక్కడని త్రిప్పను? శ్యామల పట్టించుకోకుండా ముందుకి నడిచింది.

"ఎక్కడికి పోదాం? కారు స్టార్టు చేస్తూ అడిగాడు.

"ప్లాజాలో మంచి పిక్చరుంది. యీలోగా టైముంటే ఎక్కడయినా టిఫిను తినొచ్చు. శ్యామల విశ్రాంతిగా సీటుమీదకి జారగిలబడింది.

ఆ సాయంకాలం జగన్నాథంకి శ్యామల ఎప్పటికంటె సంతోషంగా ఉంది అనిపించింది. సినిమా చూస్తున్నప్పుడు మధ్యలో ఆమె చేయి తాకినప్పుడల్లా జగన్నాథం తన చెయ్యి తీసేసుకున్నాడు.

శ్యామల చీకటిలోనే అతనికి దగ్గరగా జరిగి నవ్వింది. యింటర్వెల్ తరువాత అంతా తన తల అతని భుజంమీదకు ప్రక్కకి ఆన్చుకుని నిద్ర పోతున్నట్లుగా సినిమా చూసింది. ఉప్పూ, కారం రుచులకి అలవాటుపడిన జగన్నాథం శరీరం కూడా చివరికి నిగ్రహం సడలించింది.

తిరిగి వచ్చేస్తూ ఉంటే తన ప్రవర్తన కప్పిపుచ్చుకోవాలన్నట్లు మవునంగా కూర్చుంది శ్యామల.

"మెల్లిగా డ్రైవ్ చెయ్యి. చాలా హాయిగా ఉంది. చివరికి అంది.

కారు టాంక్ బండ్ మీదుగా పోతోంది. హుస్సేన్ సాగర్ నీటి మీద నుంచి వస్తున్న చల్లగాలి ఒక ప్రక్కనుంచి దూసుకుపోతోంది. రాత్రి తొమ్మిది దాటటంచేత షికారుకి వచ్చినవాళ్లు నడచి వెళ్ళే వాళ్ళు తగ్గిపోయారు. కార్లు, సిటీ బస్సులు మాత్రం ఒకదాని వెంట మరొకటి పరుగులు తీస్తున్నాయి.

"కొంచెం సేపు యిక్కడ ఆగి వెళ్దాం"

"యిప్పటికే ఆలస్యమయిందేమో చూసుకో. జగన్నాథం ప్రక్కగా కారు ఆపి పార్కు చేశాడు.

"పర్వాలేదులే. శ్యామల తన వైపు డోర్ తెరచి ముందు దిగింది.

రోడ్ క్రాస్ చేసి యినుప కమ్మి పట్టుకుని నీళ్ల లోకి చూస్తూ నిలబడింది. జగన్నాథం ట్రాఫిక్‌ను తప్పించుకుంటూ వెనకాల వచ్చాడు.

సిటీలో లైట్లన్నీ హుస్సేన్ సాగర్ నీటిలో



అందంగా ప్రతిబింబిస్తున్నాయి. నీళ్లు కదిలినప్పుడల్లా పొడవుగా మెరిసే ప్రతిబింబాలు ముత్యాలుగా తునకలుగా విడి పోతున్నాయి.

టాంక్ బండ్ పొడవునా ఉన్న నియాన్ లైట్ల నీలపుకాంతిలో చల్లదనం వెన్నెలతో పోటీ పడుతోంది.

“అతను నీకోసం ఎదురు చూస్తూ ఉంటాడేమో?

“హాయిగా నిద్రపోతూ ఉంటారు. నిన్న నైట్ డ్యూటీ చేశారు. నేను అసలు గుర్తుకి కూడారాను.

జగన్నాథం మాట్లాడకుండా ఉండిపోయాడు.

“తనకి పేషంటు బాధలో ఆవేదన అర్థమవుతుంది కాని వెన్నెలలో ప్రేమించేవారి సన్నిధిలో ఆనందం అర్థం కాదు. అర్థమయినా అవసరం లేదనుకుంటారేమో.

“వివాహం అయిన నాలుగేళ్ల తరువాత కూడా నీలో యింత తపన దాగి ఉందంటే ఆశ్చర్యంగా ఉంది. దూరంగా బంజారాహిల్స్‌మీద వెలుగుతున్న దీపాలవంక చూస్తూ అన్నాడు.

“సరిగ్గా అన్నావు. అది నా దురదృష్టం. శ్యామల తన చెవులకే వినపడనంత మెల్లిగా అంది.

పావుగంట తరువాత అన్నాడు “పోదాంపద.

ఆమె విననట్లు చూస్తూ ఉండిపోయింది. ఒక క్షణం తరువాత తన చెయ్యి కమ్మీమీద అతని చేతిమీద వేసి గట్టిగా పట్టుకుంది.

గాలికి చల్లబడిన యినుపకమ్మీ చల్లదనం ఆమె చెయ్యికంటె వెచ్చగా ఉంది అనిపించింది జగన్నాథంకి.

“నేను చాలా పోగొట్టుకున్నాను. శ్యామల మాటలు బరువుగా బాధగా ధ్వనించాయి.

“శ్యామూ! నన్ను చాలా టెంప్ట్ చేస్తున్నావు. బలవంతాన నవ్వి తన చెయ్యి ప్రక్కకి తీసేసుకున్నాడు.

# సంస్కారానికి...

“ఆనంద పారవశ్యంలో నా మనసు పూర్తిగా కరగించే అనుభవం ఒక క్షణమయినా ఎవరయినా యివ్వగలిగితే ఆ క్షణంకోసం నా జీవితం అంతా వెచ్చించడానికయినా నేను సిద్ధమే. ఈ సారి కొంచెం ఆవేశంతో అంది. తన మాటలు అసంగతంగా, అసహజంగా వాస్తవిక జీవితంలో నాటకంలో పాత్ర సంభాషణలా ఉన్నాయని ఆమెకి తెలియలేదు.

“నువ్వు చాలా యింపల్సివ్. జగన్నాథం ఒక క్షణం చూసి అన్నాడు.

శ్యామల మౌనంగా ఉండి పోయింది.

“చాలా రాత్రయింది. వెళ్లిపోదామా?

నడు. ఒకసారి శ్యామల అతని కళ్లలోకి చూసి నిట్టూర్చింది.

*　　*　　*

తరువాత మూడు నెలల్లో శ్యామలలో వచ్చిన మార్పు రమణమూర్తి బాధగా ఎప్పటికప్పుడు గ్రహిస్తూనే ఉన్నాడు. ఎప్పటిలా తనతో మాట్లాడదు. సరసమూ లేదు. విరాగమూ లేదు. పలకరిస్తే జవాబిస్తుంది లేకపోతే లేదు. అదికూడా తనముఖంలోకి చూసి మాట్లాడదు. తనేదో పరాయి వ్యక్తి లాగ ఎటో చూస్తూ జవాబు చెప్తుంది. నాని ఏడుస్తూ ఉన్నా ఎదురుగా కూర్చుని ఏదో ఆలోచిస్తూ వూరుకుంటోంది. తను చెప్తే అప్పటికి జ్ఞాపకం వచ్చినట్లు కొడుకుని దగ్గరకి తీసుకుంటుంది.

రమణమూర్తికి మనసులో బెంగపట్టుకుంది. ఏం చెయ్యాలో, ఏంచెయ్యకూడదో అనే మీమాంస మనసుని తినేస్తోంది. జగన్నాథం యథాప్రకారంగా వస్తూ పోతూ ఉన్నాడు. యిద్దరూ ఎక్కడికో వెళ్తారు. శ్యామల ఆసమయంలో మాత్రం ఆనందంగా కనిపిస్తోంది. అందుచేత రమణమూర్తి జగన్నాథం వచ్చేసమయానికి యింట్లో ఉండక పోవటం అలవాటు చేసుకున్నాడు.

ఎంత కాలం యిలా జరుగుతుంది? పర్యవసానం ఏమిటవుతుంది? తను తిన్నగా భార్యతో మాట్లాడితేనే పరిస్థితి మెరుగవుతుందేమో దాగుడుమూతలకంటె.

ఆరోజు రమణమూర్తి లేని ఉత్సాహం తెచ్చుకుని యింటికి సాయంకాలం నాలుగింటికే వచ్చేసాడు.

శ్యామల మంచంమీద గోడకి ఆనుకునికూర్చుని ఏదో వీక్లీ చదువుతోంది. స్నానం చేసివచ్చి భార్య ఎదురుగా పనిఉన్నట్లు తిరిగాడు. ‘యివాళ పెందరాళే వచ్చారేం? అని అడుగుతుందేమోనని ఎదురు చూసాడు. పావుగంట గడచినా అతని కోరిక నెరవేరలేదు.

శ్యామల అతనితో తనకేం సంబంధం లేనట్లు మౌనంగా కూర్చుంది భర్తవైపు కూడా ఒకసారి చూడకుండా. రమణమూర్తి యింక తనని తాను నిగ్రహించుకోలేక పోయాడు. ఆమె తన భార్య. పరాయి స్త్రీ కాదు. తనమూలంగా మాతృమూర్తి అయింది!

ఒక ఉదుటున లేచి భార్య చేతిలో వీక్లీలాగేసి వంగి చెక్కిలిమీద ముద్దు పెట్టుకున్నాడు ఆవేశంగా. మరుక్షణం అతని ఆవేశం చప్పగా చల్లారింది.

శ్యామల ఒకక్షణం అతని కళ్లలోకి నాతోపని అయిందా అన్నట్లు విరాగంగా చూసి మళ్లీ ప్రక్కకి పడిపోయిన పుస్తకం అందుకుంది. రమణమూర్తికి ఒక్క చూపుతో, ఒక్కక్షణం అనుభవంలో తనకీ, భార్యకీమధ్య ఏర్పడిన అఘాతం స్పష్టంగా కనపడింది. కాళ్లలో సత్తువపోయి నీరసం ఆవరించినట్లయింది.

మళ్లీ వచ్చి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు.

“శ్యామలా! నీతో మాట్లాడాలి . క్షణం ఆగి అన్నాడు.

ఈసారి ఆమె వీక్లీ తనే ప్రక్కకి పడేసి చూచింది.

“నువ్వు పూర్వంలా లేవు. మారిపోతున్నావు .


“ప్రపంచం రోజూ మారుతోంది. నేనూ మారుతున్నాను. నిన్నటిలాగే ఇవాళ ఎవరూ ఉండరు. ఉండలేరు. ఆమె జవాబుకి రమణమూర్తికి యింక మాట్లాడ వలసింది ఏమీ మిగులలేదు.

తరువాత యింకా మాట్లాడవలసింది ఏమయినా ఉందా అన్నట్లు భర్తవంక చూసి అక్కడ నుంచి లేచింది.

“మనిద్దరం బయటికి వెళ్లి చాలా రోజులయింది. యివాళ వెళ్దామని త్వరగా వచ్చాను. భార్యవంక ఆశగా చూసాడు.

“జగన్నాథం వస్తానన్నాడు. నాకోసం మీకిష్టమయిన యితర పనులు మానుకోనక్కరలేదు. గుమ్మంలో ఆగి అవేసి వెళ్లి పోయింది

(ఇంకా వుంది)



భారతదేశంలోని విద్యాసంస్థలని దర్శించేనిమిత్తం అమెరికన్ ఫీల్డ్ సర్వీస్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాం క్రింద యిటీవల మద్రాసువచ్చిన ఏడుగ్గురు హైస్కూల్ అమ్మాయిలు, ఒక అబ్బాయి.

పెద్దకథ



# సంస్కారానికి సంకెళ్లు

## అత్తిలి వెంకటరత్నం

(గత సంచిక తరువాయి)

రమణమూర్తికి ఏంచేయాలో అర్థం కాలేదు. అయితే తను భయపడుతున్నది నిజమేనా? పోనీ ముగ్గురం కలసి వెళ్దాం అని ఎందుకని అనలేక పోయింది తను? తను కూడా రావడం కూడా సహించలేదా? ఛ! తను అనవసరమైన ఆలోచన చేస్తున్నాడు. శ్యామల మరొకరితో కొంచెం చనువుగా ఉంటే తను తప్పు పట్టకూడదు. ఈ కాలంలో అందరికీ సోషల్ మూవ్‌మెంట్ పెరిగింది. ఇంతలోకే తను అనుమానిస్తే తన చదువు, సంస్కారం ఏమి కావాలి? తనతో కొంత కాలంగా ముభావంగా ఉండటానికి కారణం మరేదో ఉండి ఉంటుంది. కొన్నాళ్లు విశ్రాంతిగా వదిలేస్తే మళ్లీ మామూలుగా అవుతుంది. తను అంతవరకూ సహనం చూపాలి. ఒకసారి నిట్టూర్చి కుర్చీలో వెనక్కి వాలి కూర్చున్నాడు.

తరువాత అరగంటకి జగన్నాథం వచ్చాడు.

రమణమూర్తి లేచి రండి అని ఆహ్వానించాడు.

"ఈవాళ ఈ సమయానికి ఇంట్లో ఉన్నారే. మీ హాస్పిటల్ మీద విరక్తి కలిగిందేమిటి?" రమణమూర్తి పరిహాసం చేశాడు. శ్యామలా జగన్నాథం వచ్చాడు.

"ఇంకేం మీకూ ఖాళీయే కదా! రవీంద్ర భారతిలో మంచి డాన్సు ప్రోగ్రాం ఉంది. ముగ్గురం వెళ్దాం రండి. మీరు బయటికి వచ్చి చాలా రోజులయింది కదా!" జగన్నాథం అన్నాడు.

"నాకు తల నెప్పిగా ఉండి త్వరగా వచ్చేశాను. మీరిద్దరూ వెళ్లిరండి." రమణమూర్తి సహజంగా అనడానికి ప్రయత్నించాడు.

జగన్నాథం మళ్లీ అడగబోయి అంతవరకూ శ్యామల అక్కడే ఉండి కూడా ఏమీ అనకపోవడం చూసి తను ఇంక ఊరుకున్నాడు.

"పెందరాళే వచ్చెయ్యి. నాని నవ్వు లేకపోతే ఏడుస్తాడు లేచాడంటే. ఈమధ్య వాడి పట్టుకోడం కష్టంగా ఉంది." రమణమూర్తి వాళ్లు వెళ్తూ ఉండగా అన్నాడు.

అది వ్యంగ్యార్థంగా తీసుకుని శ్యామల ముఖం కోపంతో ఎర్రబడిపోయింది. జగన్నాథంకూడా లోలోన చాలా సిగ్గుపడ్డాడు. బయటికి వచ్చిన తరువాత అన్నాడు. "ఛ! నీకు బొత్తిగా మతి లేకుండా పోతోంది. అతను ఇంట్లో ఉండగానే మనిద్దరం ఇలా వచ్చేస్తే ఏం బాగుంటుంది? ఆఖరికి అతని కూడా రమ్మని ఒకమాట కూడా అనలేదు నువ్వు."

"నాకు దాగుడు మూతలు నచ్చవు.

"సరే అయితే చివరికి పర్యవసానం కూడా ఆలోచించుకో. దానికి ముందే సిద్ధపడ్డానని నాతో చెప్తే నాకు బాధ ఉండదు. జగన్నాథం చిరాకుగా అని ఏదో నిశ్చయానికి వచ్చినట్లుగా అప్పటికి ఊరుకున్నాడు.

ఆరోజు తరువాత జగన్నాథం యింక రానని శ్యామలతో చెప్పాడు. ఆమె అప్పటికి ముభావంగా ఊరుకుంది కోపంతో.

మరో పదిహేను రోజులలో రమణమూర్తి మనసు మరింత గాయపడింది. జగన్నాథం నిజంగానే రావటం మానేసాడు. శ్యామలకి కోపం అంతా రమణమూర్తి వల్లనే అన్నట్లు అతని మీదికి మళ్లింది. పలుకరించినా మాట్లాడటం కూడా మానేసింది.

ఆరోజు శ్యామల జగన్నాథం వస్తాడని ఆశగా ఎదురు చూసి చివరికి రోషంగా తను ఒంటరిగానే బయటికి వెళ్ళిపోయింది. రమణమూర్తి యింటికి వచ్చేసరికి తలుపు సందులోనుంచి పోస్ట్ మాన్ పడేసిన ఉత్తరాలు ఎదురుగా కనపడ్డాయి నేలమీద.

ఒకటి శ్యామలకి వాళ్ల వాళ్లు వ్రాసింది. తీసి బల్లమీద ఎదురుగా ఉంచాడు. రెండోది కవరు, అతనిపేరనే ఉంది. విప్పి చూసాడు.

లోపల పావుటావు కాగితంలో మధ్యగా రెండు లైనులు వ్రాసి ఉన్నాయి. సంతకం, డేట స్థలం ఏమీలేదు.

"మీ భార్య ప్రవర్తన గమనించండి. అర్ధరాత్రివరకూ ఏకాంతంగా ఎవరితోనో........

రమణమూర్తి కాగితం చింపేసి ముక్కలు చేసాడు. ఒక్కసారి శరీరమంతా చెమటలు పట్టి ముద్దయిపోయింది. మనసు మొద్దుబారిపోయి ఆలోచించేశక్తి పోయినట్లనిపించింది. దోసిలిలో కాగితం ముక్కలు నొక్కి ఎగిరి పోకుండా పట్టుకున్నాడు.

ఎవరు వ్రాసారు?

ఎవరు వ్రాస్తేయేం? తను చాలా ఆలస్యంగా మత్తులోనుంచి మేల్కొన్నాడు. లోకానికి కళ్ళున్నాయి. తనకి ఉన్నా చూడలేదు.

అలాగ ఎంతకాలం గడచిపోయిందో తెలియలేదు. గది చీకటిగా అయిపోయి చాలా సేపయిపోయింది. అంతా నిశబ్దంగా ఉండి గడియారం టిక్కుమనే ధ్వని మాత్రం పెద్దగా వినిపిస్తోంది.

పనిమనిషి వచ్చి గదిలో లైటు వేసే సరికి రమణమూర్తి దోసిలిలో దాచుకున్న ముఖం ఎత్తి చూసాడు.

కాగితం ముక్కలు గది అంతటా పరచుకున్నాయి.

"వాడిని నాకిచ్చి నువ్వింక యింటికి వెళ్లు. యిదిగో యీ కాగితాలు ఏరి పారేసిపో. కొడుకుని అందుకుని ఒళ్లో కూర్చోపెట్టుకున్నాడు.

పదినిముషాల తరువాత రమణమూర్తి కొడుకు శరీరం నొప్పి పుటేంత గట్టిగా హృదయానికి హత్తుకున్నాడు.

"అంతా తన అనుమానం. ఎవరో కిట్టనివాళ్లు వ్రాసిన ఉత్తరం అది. నిజం ఏమాత్రం ఉండి ఉండదు. శ్యామల అలా ఎప్పటికీ చెయ్యదు. తమ యిద్దరి మధ్య రెండేళ్ల వాని ఉన్నాడు. అనుకుంటూ పిచ్చిగా కొడుకు శరీరం నిండా ముద్దులు కురిపించాడు. కాని అతని మనసు సులువుగా మోసగింప బడలేదన్నట్లు నిదర్శనంగా అతనికి తెలియకుండానే వెచ్చని కన్నీరు క్రిందికి చెంపల మీదుగా జారిపోయింది.

పదిహేను రోజులు గడచి పోయాయి. జగన్నాథం మళ్లా రాలేదు. శ్యామలకి మనసులో భర్త మీద కోపం, తెలియని కసి పెరిగి పోయాయి క్రమంగా. రమణమూర్తి మనస్థితి కూడా మరింత చెడిపోయింది. మొదటి ఉత్తరం వచ్చిన పది రోజులకే మరొక కవరు చేరింది. ఎప్పటిలాగే సంతకం లేదు. మరింత వివరంగా వ్రాసారు. ఈసారి చింపకుండా దాచాడు. భార్య తనతో ఒకసారి సన్నిహితంగా మాట్లాడితే అంతా అబద్ధం అనేస్తే నిశ్చింతగా ఉండచ్చు. శ్యామల ఆ అవకాశం కూడా తనకి యివ్వడానికి యిష్టపడటం లేదు.

చివరికి ఒకరోజు శ్యామల ఉండలేక తనంతట తానే జగన్నాథం యింటికి బయలుదేరింది. రమణమూర్తి యింట్లోనే ఉన్నా భార్యని ఎక్కడికి వెళ్తున్నావని ప్రశ్నించలేదు. ఆమె వెళ్ళేసరికి జగన్నాథం అప్పటికే వెళ్లిపోయినట్లున్నాడు. యిల్లు తాళం వేసి ఉంది. శ్యామలని నిరుత్సాహం ముంచేసి పిచ్చి పట్టినట్లయింది. తను వచ్చేవరకూ అక్కడే కూర్చుందామని అనుకుని మళ్లా మనసు మార్చుకుంది. అక్కడనుంచి ఒంటరిగా ఏదో సినిమా చూసేసి మళ్ళీ జగన్నాథం యింటికి వెళ్ళింది అప్పుడు.

రాత్రి పదిగంటలవుతోంది మెల్లిగా. అప్పటికీ జగన్నాథం యింటికి చేరలేదు. ఆ సమయానికి మెల్లిగా ఆకాశం మబ్బు మూసేసి చిన్న వర్షం ప్రారంభించింది.

చివరికి శ్యామల చేసేది లేక రిక్షా పిల్చి యింటికి బయల్దేరింది. ఆమె మనసు తుఫానుతో అల్లకల్లోలమయిపోయిన మహాసముద్రంలా ఉంది. లోపల తెలియని కోపం, పగ యింకొక క్షణంలో గట్టు గండిపడి ఊర్లు ముంచెత్తే నదిలా పొంగి పొర్లిపోతున్నాయి.

యింటికి వచ్చేసరికి వర్షం బాగా పెద్దదయి పోయింది. వీధి గదిలో లైటు వెలుగుతోంది. కిటికీలోనుంచి రమణమూర్తి ఒకసారి చూసి తలుపు తీసాడు.

లోపలికి వచ్చేసరికి పూర్తిగా తడిసి పోయింది శ్యామల.

"జగన్నాథం కారేమయింది?" రమణమూర్తి అడిగాడు చూసి.

"లేదు. ఒకళ్ల ప్రక్కన ఒకరు దగ్గరగా కూర్చుంటే బాగుంటుందనిపించి రిక్షాలో వచ్చాము. మీ ప్రశ్నకు సమాధానం దొరికిందనుకొంటాను. ఆమె విసురుగా నడుస్తూంటే చీర తడిసి తపతపా చప్పుడు చేసింది.

రమణమూర్తి భార్య తనని యింత బాహాటంగా ఎదుర్కొంటుందని అనుకోలేదు. మౌనంగా తలుపువేసేసి లోపలికి వచ్చాడు.

"యింక తనలో యీ హాలాహలం దాచుకోడం సాధ్యం కాదు. అబద్ధమయినా, నిజమయినా శ్యామలని అడిగి తేల్చుకోవాలి. అందరూ ఏమని అనుకుంటున్నారో చెప్పాలి. ఒక నిశ్చయానికి వచ్చినట్లుగా కనుబొమలు వంకరలు తిరాయి.

శ్యామల తడిబట్టలు మార్చుకుని వచ్చి తువాలుతో తల తుడుచుకుంటూ నిల్చుంది. ఎలామాట్లాడాలో తెలియక చాలాసేపు సందిగ్ధంగా ఊరుకున్నాడు.

చివరికి భార్య లైటు ఆర్పేయ బోతుండగా అన్నాడు. "ఆర్పకు. నీతో మాట్లాడాలి.

యింతవరకూ పరిస్థితి వచ్చినందుకే అతనికి చిరాకుగా ఉంది.

"మాట్లాడండి. ఆమెకూడా సిద్ధపడ్డట్లు నిర్లక్ష్యంగా కుర్చీలో కూలబడింది.

రమణమూర్తి మనసులో దావాగ్ని రగులుకుంటోంది.

"నేను నీకేమీ కానా? చివరికి అడిగాడు.

"ఎందుకు కారు? నామెడలో తాళికట్టిన భర్త అని ఎవరిన్నడిగినా చెప్తారు. నేను కాదనలేదుగా.

"అంతకుమించి మరేమీ లేదా మనిద్దరిమధ్య? నా విలువ అంతేనా?

"మీ హాస్పిటల్ రోగులకి మీరు దేవుడు. అదీ మీ విలువ. శ్యామల ఒక్కొక్క మాటలో నిర్లక్ష్యం అతని మనస్సులో అగ్గికి చితుక్కుల్లా మరింత ప్రజ్వలింప చేస్తున్నాయి.

రమణమూర్తి బలవంతాన నిగ్రహించుకున్నాడు.

"నీ ప్రవర్తన మార్చుకోలేవా?"

"మరొకరు చెప్పనక్కరలేదు. అవసరమని తోస్తే నేనే మార్చుకుంటాను".

"జగన్నాథం నిన్ను శ్యాము అని ముద్దుగా పిలిస్తే నీకు తప్పుగా అనిపించటం లేదా?"

"జగన్నాథం నాకు పరాయివాడుకాదు."

శ్యామల కళ్లు జ్యోతుల్లా వెలిగాయి.

"నాకన్నా పరాయివాడుకాదా?" రమణమూర్తి సమాధానం కోసం ఆగకుండానే డ్రాయరు తెరచి తనకి వచ్చిన కవరు తీసి కోపంగా ఆమె ఒళ్లో పడేశాడు.

ఆమె ఏదో అనబోయి మానేసి కవరు విప్పింది.

లోపలి కాగితం నిండా అక్షరాలు చీమల బారులా ఉన్నాయి. "మీ మంచితనం ఆధారంగా మీ భార్య విచ్చలవిడితనం భరించరానిది....." శ్యామల పూర్తిగా చదువకుండానే అంతా అర్థం చేసుకుంది.

నిర్లక్ష్యంగా మళ్లీ కాగితం మడిచి కవరులో ఉంచి క్రింద పడేసింది. "చాలా బాగుంది. మీ మంచితనానికి మంచి సర్టిఫికెట్ యిచ్చారెవరో. కాని మీరు యితర విషయాలలో జగన్నాథం నుంచి చాలా నేర్చుకోవాలి."

ఆమె మాట పూర్తి కాకుండానే రమణమూర్తి

# సంస్కారానికి...

చెయ్యి బలంగా చెంపనిగాడి పడింది. శ్యామల లేచి నిల్చదొక్కుకునే లోపల మళ్ళా రెండో చెంపమీద కొట్టాడు. ఆక్షణంలో అతని సంస్కారపు అట్టడుగు పొరల మధ్య దాక్కున్న అసలు స్వభావత్వం బయటపడింది. ఉధృతంగా. తనేం చేస్తున్నాడో తనకే తెలిసేలోగా భార్యను యిష్టం వచ్చినట్లు కొట్టాడు. రెండు కాళ్లతో తన్నాడు. అంతరంగంలో నేటి ఆధునాతన సంస్కారానికి అనాగరిక మానవుడికి భేదం ఎక్కువలేదని రెండు నిముషాలలో రమణమూర్తి నిరూపించాడు. అతనిలోని అనాది పురుషుడు క్రమంగా అయిదు నిముషాల తరువాతకాని చల్లబడ లేదు.

చివరికి నీరసంగా కుర్చీలో కూర్చుని కళ్లు మూసుకున్నాడు. జరుగుతున్నదంతా కలలాగ మసకగా మనసులో ముద్ర వేసుకుంటోంది. పూర్తిగా మామూలు మనిషి అయి కనులు తెరచే సరికి శ్యామల కాళ్లదగ్గర నేలమీద ముద్దగా పడి ఉంది అస్తవ్యస్తంగా.

గొడవకి నిద్రలేచిపోయిన వాని భయంతో ఉయ్యాలలో దిక్కులెగిరి పోయేలా ఏడుస్తున్నాడు. రమణమూర్తి మెల్లిగా లేచి భార్యను చేతులలో ఎత్తుకుని శరీరానికి దగ్గరగా హత్తుకుంటూ మంచం మీద పడుకో బెట్టాడు. చన్నీళ్లతో ముఖం తడిపాడు.

అతనికి తెలియకుండానే లోపల మనసు జరిగిన దానికి బిగ్గరగా ఏడుస్తోంది.

భార్య జుట్టు సవరించి కదుముకట్టిన చెక్కిళ్లు వ్రేళ్లతో సాముతూ కూర్చున్నాడు.

పదినిముషాలకి శ్యామల కళ్లు విప్పి చూసింది.

రమణమూర్తి భార్యను రెండు చేతులతో హృదయానికి హత్తుకున్నాడు.

"నన్ను ముట్టుకోకండి". ఆమె శరీరం గొంగళి పురుగును తాకినట్లు నిలువునా వణకిపోయింది.

వదిలేసి దూరంగా కూర్చున్నాడు. వాని ఉయ్యాలలోనుంచి లేచి నిలబడి కమ్ములు పట్టుకుని యింకా ఏడుస్తూ ఉన్నాడు.

రమణమూర్తి లేచి కొడుకుని ఎత్తుకుని తలుపు తీసి బయట నిలబడ్డాడు యిక భార్య ఎదురుగా ఉండలేక.

మళ్లీ లోపలికి వచ్చేసరికి శ్యామల అలాగే లేచి చీర సవరించుకుంటోంది. ముఖం నీళ్లతో తడి చేసుకుని తుడుచుకుంది.

అతను చూస్తూ ఉండిపోయాడు. ఆమె చిన్న సూట్‌కేసు తెరచి మంచంమీద పడేసింది. తన బట్టలు అవీ పట్టినంతవరకూ పెట్టి మూత నొక్కింది. అలమారులో పర్సు తీసుకుని సూట్ కేస్ చేత్తో అందుకుంది.

రమణమూర్తి మాట్లాడటానికి కూడా ధైర్యం చెయ్యలేదు. ఏం జరుగబోతున్నదీ అతని మనసు ముందే గ్రహించింది. ప్రపంచం అంతా మీద పడినా పర్వాలేదన్న నిర్లక్ష్యం అతని చూపులు సంతరించుకున్నాయి.

శ్యామల ఒకసారి పొరపాటున కూడా అతని వైపు చూడకుండా నడిచింది.

ఆమె వెళ్లిపోయిన సూచనగా తలుపు గట్టిగా శబ్దం చేసిన తరువాత తలయెత్తి చుట్టూ చూసాడు.

నిజమే! శ్యామల తనని వదలిపెట్టి, కొడుకుని కూడా విడిచి వెళ్లిపోయింది. రమణమూర్తి బాధగా తల కుర్చీ కమ్మికి కొట్టుకున్నాడు. జరిగేదంతా కలేమో అన్న ఆశతో అన్నట్లుగా. అతని చేతులలో కొడుకు ఏడ్పు అన్నింటినీ మించి జరిగేదంతా వాస్తవం అని గుర్తు చేసింది.

వాన వెలిసింది. కాని మబ్బులు పోలేదు. ఆకాశంలో అక్కడక్కడ ఒకటి రెండు నక్షత్రాలు మబ్బుల మధ్యలో మెరుస్తున్నాయి.

ఆ అర్ధరాత్రి శ్యామల ఏ విధంగా జగన్నాథం యింటివరకూ చేరిందో ఆమెకే మరుక్షణంలో గుర్తు లేదు.

తలుపు దబదబా చప్పుడయిన రెండు నిముషాలకి తలుపు తెరుచుకుంది. జగన్నాథంని స్పష్టంగా చూసిన తరువాత ఆమె శరీరం వివశం అయి పోయింది.

"అయిపోయింది, నేను వచ్చేసాను." చేతిలో సూట్‌కేస్ నేలమీద వదలిపెట్టి వెక్కి వెక్కి ఏడుస్తూ అతనివైపు తూలింది. ఆమె అంత వరకూ ఏడ్వలేదు.

పడిపోకుండా జగన్నాథం గభాలున పట్టుకున్నాడు. ఆమె చేతులు నీటిలో మునిగిపోయేవాడు రక్షణ కోసం నిరాశగా వెతుక్కున్నట్లు అతని శరీరం తడిమి చుట్టూ బిగుసుకున్నాయి.

"నేను వచ్చేసాను, నన్ను తను కొట్టారు." చిన్న పిల్లలు తల్లితో అమాయకంగా చెప్పుకుని ఏడ్చినట్లుగా శ్యామల వెక్కుతోంది.

"ఛ! ఏమిటిది? ముందు లోపలికి రా!" ఆమె చుట్టూ చెయ్యి వేసి లోపలికి నడిపించి తలుపు వేసాడు. ఏం జరిగి ఉంటుందో మలువుగా అర్థమయింది అతనికి.

"కూర్చో" ఆమె చేతులు విడిపించబోయేసరికి భయంతో మరింత దగ్గరకి జరిగింది.

"శ్యామలా! నేను భయపడుతున్నదంతా జరిగింది. నేను యిటువంటి రోజునుంచే తప్పించుకు పోవాలని ప్రయత్నించాను కాని......"

"నన్ను పొమ్మనకు" ఆమెలో బాధ అగ్ని పర్వతంలా బ్రద్దలయి జగాలు మునిగి పోతాయనిపించింది. తనకి అతని శరీరానికి మధ్య అసలు దూరం ఉండకూడదనేంత భయంతో అతని కంఠం చుట్టూ చేతులు బిగించి కౌగిలించుకుంది.

జగన్నాథం మనసు ఒక క్షణంలో కరగిపోయి జాలితో నిండిపోయింది. భర్తని ఎదిరించి అర్ధరాత్రి ఒంటరిగా తనని నమ్ముకుని వచ్చిన స్త్రీని ఏమన గలడు?

"నీకిష్టమయిన చోట ఉండచ్చు. ఎవరూ నీకు అడ్డు చెప్పరు. ముందు ఏడ్పు మానేసెయ్యి చిన్న పిల్లలా." ఆమె వీపుమీద జాలిగా అరిచేతులతో రాస్తూ వూరించడానికి ప్రయత్నించాడు.


"నీయింట్లోనే ఉంటాను ఎప్పుడూ" ఆమె యింకా ఏడుస్తూనే ఉంది.

అలాగే అప్పట్లో ఓదార్పుగా చూసి సంతత ధారా పాతంగా ప్రవహిస్తున్న కన్నీటిని చేత్తో తుడవటానికి ప్రయత్నించాడు.

ఆమె వెక్కిళ్ళ మధ్య అంది "నీకిష్టం లేకపోతే నన్ను పెళ్లిచేసుకోవద్దు....కానీ.... కానీ.... నన్ను నీతోనే ఉండనీ."

ఈసారి జగన్నాథంకి ఆమె మీద జాలితోపాటు నిస్సహాయంగా ఏడ్చే పసిపిల్లలని చూస్తే కలిగే అవ్యక్తమయిన అనురాగం కలిగింది.

"నీ అంతట నీకు యిష్టం లేకపోతే తప్ప ఎవరూ నిన్ను నానుంచి దూరం చెయ్యరు. యింక వూరుకో మరి. ఎప్పుడూ అంత ధైర్యంగా మాట్లాడేదానివిగా ఏమయింది అదంతా?" అతను ఆమె శరీరాన్ని మరింత దగ్గరగా చేర్చుకున్నాడు ప్రేమతో.






అంతకుమించి మరేమీ అక్కరలేదన్నట్లు ఆమె మాటాడకుండా వూరుకుంది.

జగన్నాథం కూడా యింకేమీ అడగలేదు. కొంతం విశ్రాంతిలో మనసుతో ఉధృతం తగ్గితే తప్ప మామూలా మనిషికదు అని వూరుకున్నాడు.

ఒక అరగంటకి ఆమె ఏడ్పు తగ్గిపోయింది కాని ఉండుండి పెద్ద వెక్కిళ్లు వచ్చి శరీరం అంతా తుఫాను తాకిడికి లేతతీగలా వణకిపోతోంది.

చివరికి యింక శక్తిలేనట్లు అతన్ని చుట్టుకున్న చేతులవట్లా వడలిపోయాయి.

శ్యామల కనురెప్పలు నీరసంతో మూతలు పడ్డాయి.

జగన్నాథం ఆమెను పొదివి పట్టుకుని మంచం దాకా నడిపించి పరిచేసి పడుకోబెట్టాడు.

"నిద్రపో, తెల్లవారేక అన్ని విషయాలు చూడవచ్చు, అంతా నీకిష్టమయినట్లే జరుగుతుంది" ఆమె ప్రక్కనే కూర్చున్నాడు.

అప్పుడుకూడా అతని చెయ్యివదిలిపెట్టలేదు. శ్యామల. నిద్రలో నడిచే అలవాటున్న వాళ్లు ఏమీ ఎరగకుండా మళ్లా సుఖంగా నిద్రపోయినంత సులువుగా రెండు నిముషాలలో మత్తుగా కళ్లు మూసుకుపోయాయి. నిద్రపట్టిన సూచనగా వూపిరి దీర్ఘంగా పొగిలయిబద్ధమయింది.

ఆ రాత్రి ఆమెముఖంలోకి చూస్తూ నిద్రపోకుండా ఆలోచిస్తూ కూర్చున్నాడు జగన్నాథం.

* * *

శ్యామల యింట్లోనుంచి వెళ్లిపోయి ఆరునెల లయిపోయింది. వెళ్లిపోయిన వారంరోజుల వరకూ మళ్లా వస్తుందనే ఆశ వదులుకోలేకపోయాడు రమణమూర్తి. కాని రోజులు గడుస్తున్న కొద్దీ నిర్లిప్తత ఆవరించి మనసు మళ్లా మార్పుకి అలవాటు పడింది. మొదట్లో కొడుకుతో ఒంటరిగా యింట్లో ఉన్నప్పుడల్లా తెలియకుండా కంఠం రుద్ధమయి

# సంస్కారానికి...

పోయి అప్పుడప్పుడు ఏడ్చేవాడు ఏకాంతం భరించలేక.

కాని తరువాత రోజులలో రమణమూర్తి తెలుసుకున్నాడు ఏకాంతం, ఒంటరితనం అంత మంచి స్నేహితుడు మరొకడు లేడనే సంగతి. వాని మొదట్లో తల్లికోసం బెంగపెట్టుకున్నట్లు ఏడ్చాడు. కాని ఏమీ తెలియని వయసు కావడంచేత త్వరలో మరచిపోయాడు. వాడి సంరక్షణకోసం రాత్రి, పగలు అక్కడే ఉండేలా ఆడ మనిషిని ఏర్పాటు చేసాడు. ఆ స్త్రీ మొగడు యింట్లో వంట, మిగిలిన పనులన్నీ చూస్తున్నాడు. వాళ్ల యిద్దరిమీద రమణమూర్తి యింటి భారం అంతా వదలిపెట్టాడు. వాళ్లు ఏమయినా కావాలంటే డబ్బు ఎంత కావాలి అని అడిగి యిస్తాడు. అంతకు మించి వాళ్లతో కూడా మాట్లాడే అవసరం అతనికి కనపడలేదు.

వారానికి నాలుగురోజులు రాత్రిళ్లు కూడా హాస్పిటల్‌లో కాలం గడుపుతున్నాడు. యింట్లో ఉన్నంతసేపూ మాత్రం కొడుకుని వదలిపెట్టకుండా ఎత్తుకుని తిప్పుతాడు. యింట్లో శ్యామలకి సంబంధించిన వస్తువులన్నీ మాయమయి పోయాయి కొద్ది రోజుల లోనే. శ్యామల వెళ్లిపోయిన నాలుగునెలలకి ఆమెకి ఉన్న ఒక్క అన్నగారు ఒకరోజు అకస్మాత్తుగా వచ్చాడు.

రమణమూర్తి నిజానికి ఎవరికీ తెలియపరచలేదు. అతనికి స్వంత బంధువులని ఎవరూ మిగల్లేదు. తల్లి తండ్రులు ఎనాడో గతించారు. శ్యామల బంధువులకి తనే మామూలుగా ఉత్తరాలు క్లుప్తంగా వ్రాసేడు అన్నాళ్లా. చివరికి ఆమె అన్న గోపాలకృష్ణ యితరుల ద్వారా విని ఒకరోజు వచ్చేసాడు.

"నాకు వెంటనే తెలియపరచవలసింది రమణా!" గోపాలకృష్ణ విచారంగా అన్నాడు.




"ఏం చేసివుండేవాడివి?"

"కాళ్లు చేతులు విరగ్గొట్టి యింట్లో తాళం వేసేవాణ్ణి" కోపంగా అన్నాడు.

"అందుకే మీకు వ్రాయలేదు".

"ఛీ! అది మనిషా, పశువా! పాలుత్రాగే పసివాడిని వదలిపెట్టేసి ఎవడితోనో....."

"బావా!" రమణమూర్తి మధ్యలోనే ఆపేశాడు. "నేను మరచిపోదామని ప్రయత్నిస్తున్నాను. నన్నింకా బాధపెట్టకు."

"అంతా నీ మెతకతనం రమణా! మొదట్లో వాళ్లిద్దరూ రాత్రి పగలు అనక వూరుపట్టుకు తిరుగుతూ ఉంటే చూస్తూ వూరుకున్నావట. నాకు తెలిసిన వాళ్ళందరూ చెప్పారు."

రమణమూర్తి జవాబు చెప్పడానికి ప్రయత్నించలేదు".

"ఆడదాన్ని కొంతవరకూ అవసరమయితే అదుపులో ఉంచాలి. యిప్పుడు చూడు నీ విశాలహృదయం యింకా విశాలమై, నిర్మానుష్యం, బీడు అయిపోయింది" గోపాలకృష్ణ కొంతవరకూ అతని చేతకానితనం కారణమని వెటకారంగా అన్నాడు.

"అంతా అయిపోయింది. యిప్పుడెందు కవన్నీ" రమణమూర్తికి అప్పుడుకూడా కోపం రాలేదు.

గోపాలకృష్ణకు వెంటనే జాలి వేసింది.

"ఈ వూళ్లోనే వున్నారుటా?" అడిగాడు కొంచెం సేపుండి.

"నాకు తెలియదు."

"ఆ మనిషి పేరేమిటి? ఎక్కడుంటాడు ?"

రమణమూర్తి మాట్లాడటానికి యిష్టంలేనట్లు తలవూపి అక్కడనుంచి లేచి వెళ్లిపోయాడు.

కాని గోపాలకృష్ణ అంతటితో వూరుకోలేదు! చుట్టుప్రక్కల వారిని అడిగి యింకా యితర వివరాలను పట్టుకుని అక్కడున్న రెండురోజులలో చివరికి సాధించి జగన్నాథం ఎడ్రసు సంపాదించాడు.

నేరుగా రమణమూర్తికి తెలియకుండా బయలుదేరి వెళ్లాడు. అన్నగారిని చూసి అవాక్కయిపోయింది శ్యామల.

జగన్నాథం యింట్లో లేడు ఆ సమయంలో. గోపాలకృష్ణ నోటికివచ్చినట్లు తిట్టాడు చాలాసేపు. ఆమెను చెల్లెలని చెప్పుకోడం కంటే చావడం నయం అన్నాడు. నువ్వు చచ్చిపోతే, శవం ఎవ్వరూ తగలెయ్యరు, కుక్కలు పీక్కుతింటాయి అన్నాడు.

అంతసేపూ శ్యామల ప్రాణం లేని రాతిబొమ్మలా నిలబడింది. జవాబు చెప్పడానికి గాని, సమర్థించుకోటానికిగాని ప్రయత్నించ లేదు. సిగ్గుపడి తలదించుకోనూ లేదు. భయపడి తనని కానట్లుగా ఏదో వింతగా చూస్తున్నట్లుగా గుడ్లప్పగించి చూస్తూ నిలబడిపోయింది.

ఆమెను అలాచూసి గోపాలకృష్ణ మరింత రెచ్చిపోయాడు కోపంతో. అప్పటికి జగన్నాథం బయటనుంచి యింటికి తిరిగి వచ్చాడు. పరిస్థితి కళ్ల ఎదురుగానే ఉంది.

"నువ్వేనా జగన్నాథం ?" గోపాలకృష్ణ చూస్తూనే కాలరుద్రుడయిపోయాడు.

"శ్యామలా! నువ్వులోపలికి వెళ్లు" పట్టింపుతో

నట్లు అని అతనివైపు తిరిగాడు జగన్నాథం.

''మీరెవరో నాకు తెలియదు దయచేసి యిక్కడ నుంచి వెళ్ళిపోండి.'

''నువ్వెవరు నాకు చెప్పడానికి? అది నా చెల్లెలు'' అక్కడే నిలబడి ఉండిపోయిన శ్యామల వంక జుగుప్సగా చూస్తూ అన్నాడు.

''మీ ప్రేమకి సంతోషం. మీరు ప్రస్తుతం నా యింట్లో ఉన్నారు. గొడవ పెట్టకుండా వెళ్ళిపోండి'' జగన్నాథం కూడా కోపంగా అన్నాడు.

''ఛీ! సిగ్గులేని బ్రతుకులు'' గోపాలకృష్ణ చీదరించుకుని గిరుక్కున వెనక్కి తిరిగిపోయాడు.

జగన్నాథం శ్యామల ఏడుస్తుందనుకున్నాడు వెంటనే

''నేను చచ్చిపోతే ఎవరూ తగలెయ్యరుట'' ఆమె అంటూ నవ్వింది మెల్లిగా. ఆ నవ్వులో బాధ ఉందో నిర్లక్ష్యం ఉందో అతనికి అర్థం కాలేదు.

''అవన్నీ మనసులో ఉంచుకోకు'' శ్యామలని పట్టుకుని లోపలికి నడిచాడు జగన్నాథం.

గోపాలకృష్ణ యింటికి వచ్చేసి రమణమూర్తితో పోలీస్ రిపోర్టు యిమ్మన్నాడు.

''నీకు మతిపోయిందేమిటి బావా! శ్యామల చిన్నపిల్ల కాదు. అయినా ఏమి సాధిద్దామని అనుకుంటున్నావు?'' రమణమూర్తి తీవ్రంగా నిరసించేసరికి ఊరుకున్నాడు.

''నానిగాడిని నాతో తీసుకు వెళ్తాను. నువ్వు చూడటం కష్టం. ఈవయసులో వాడికి ఆడ దక్షత కావాలి'' వెళ్ళిపోయేముందు గోపాలకృష్ణ అడిగాడు.

''వద్దు, వాడికి యిప్పటికే తల్లి లేదు. తండ్రి ప్రేమకూడా దూరం చేయకు వాడు చేయని నేరానికి'' రమణమూర్తి స్థిరంగా అన్నాడు.

గోపాలకృష్ణ సందేహిస్తూనే చివరికి చేసేదేమీ లేక వెళ్ళిపోయాడు.

* * *

తను ఏం ఆశించి వచ్చిందో శ్యామలకి ఎన్ని రోజులయినా తెలియలేదు. కాని ఆ ప్రయత్నంలో ఎంత పోగొట్టుకున్నదీ త్వరలోనే తెలిసిపోయింది.


''నానిని యిక్కడికి తీసుకువస్తే నీకు అభ్యంతరమేమయినా ఉంటుందా?'' సందేహిస్తూనే చివరికి అడిగేసింది.

''అటువంటిదేమీలేదు. నువ్వింకా సంతోషంగా ఉంటానంటే అంతకంటే ఏం కావాలి?'' జగన్నాథం ప్రసన్నంగా అన్నాడు.

''తను అందుకు ఒప్పుకుంటారా?'' నమ్మకం లేనట్లు అధైర్యంగా అడిగింది.

''ఏమో చెప్పలేము'' ఆగి అన్నాడు. ''శ్యామూ! ఎన్నాళ్లిలా విడిగా ఉంటాం?''

జగన్నాథం ఆమెతో ఒక్కసారి పొరపాటున కూడా తప్పుచేసావనికాని, అలా చేసి ఉండకూడదనే భావంకాని తన మాటలలో రాకుండా జాగ్రత్త పడ్డాడు. ఆమె మనసు గాయపడి ఉంది. దానికి కారణం ఆమే కావచ్చు, పరిస్థితులు మరెవరయినా సరే ముందు ఆ గాయం మాన్పడానికి ప్రయత్నించాలి అని నిశ్చయం చేసుకున్నాడు. ఆమె ఎంత ప్రయత్నం చేసినా ప్రస్తుతం సంతోషంగా లేదని జగన్నాథంకి అర్థమవు




బాగో ఉంది.

"యిప్పటికే మీకు యిష్టం లేకుండానే మీ యిల్లు ఆక్రమించాను. యింకేమీ వద్దు" ఆమె మాటలలో బాధ అర్థం చేసుకుని జగన్నాథం లేచి దగ్గరగా వచ్చాడు.

"నేను మనస్ఫూర్తిగా అడుగుతున్నాను.

"మీకు వివాహంలో నమ్మకం లేదని నాకు తెలుసు

"నేను నిన్ను ఒంటరిగా ఉండనీయను జగన్నాథం జవాబు చెప్పకుండా ఆమె చెయ్యి తన చేతులమధ్య తీసుకుని అన్నాడు.

శ్యామల మౌనంగా ఊరుకుంది.

మరో రోజు అడిగింది. "వానిని పంపడానికి మీరు ఒప్పుకోరంటావా?"

"నేను మరచి పోలేదు శ్యామలా, అదే ఆలోచిస్తున్నాను." జగన్నాథం అన్నాడు.

"ఒక వేళ ఒప్పుకోక పోతే మనం ఏమీ చెయ్యలేమా?" దిగులుగా అడిగింది.

"చెయ్యొచ్చు. దానికి కష్టం లేదు. కాని మరి మీకు యింకా విడిపోయినట్టు ఏమీ లేదు కదా." ఆగి అన్నాడు. "నన్ను ప్రయత్నించమంటావా?"

అతని ఉద్దేశ్యం ఆమెకి వెంటనే అర్థమయింది. "వద్దులే. తనకిష్టం లేకపోతే అంతా గొడవయి పోతుందేమో. నేనిలాగే ఉంటాను

# సంస్కారానికి...

అవసరమయితే".

"ఎప్పటికయినా తప్పదుకదా! మరి కాని కావా లంటున్నావు." యింతవరకూ వచ్చిన తరువాత ఆమె ఎందుకు అడ్డు పెడ్తోందో జగన్నాథంకి అర్థం కాలేదు.

"ఊరికే అన్నాను. వాడు ఎక్కడున్నా పర్వాలేదు నాకు" శ్యామల చూపులు తప్పించేసి అక్కడ నుంచి వెళ్ళిపోయింది.

* * *

రమణమూర్తి జీవితం అస్తవ్యస్తమయి పోయింది. ఒకప్పుడు అతనికి పరమార్థమయినవి అనుకున్న హాస్పిటల్ కి సరిగా వెళ్ళటం మానేసాడు. రెండు నెలల సెలవు పెట్టి అయి పోయిన తరువాత మళ్ళీ పొడిగించమని కోరాడు కాని దానికి పైవాళ్ళు అంగీకరించలేదు. అతనికి మనుష్యుల నీడ చూస్తే కూడా భయంగా ఉంది. వీధిలోకి అడుగు పెట్టడం మానేసాడు. తెలిసిన వాళ్ళని కూడా తప్పించుకుని తిరగ గలిగితే బాగుండుననిపిస్తోంది. ఎవరిని చూసినా తన గురించే గుసగుసలాడుతున్నట్లు బాధ పడుతున్నాడు. అందరి దృష్టిలో తను చులకనై

పోయాడు.

అతనికి క్రమంగా పరిసరాల మీద ఆసక్తి పోయింది ఒక్క తన కొడుకు తప్ప. వాడు మెలకువగా ఉంటే ఎత్తుకుని తిప్పుతాడు. నిద్ర పోతే తనుకూడా ప్రక్కనే చెయివేసి పడుకుంటాడు. అతనికి స్నానం చేయాలి, భోజనం చేయాలి అని మరొకరు గుర్తు చేస్తే తప్ప తెలియటం లేదు.

రమణమూర్తి నివసించే ప్రపంచం బాగా చిన్నదయిపోయింది. అదికూడా పూర్తిగా నచ్చటం లేదు. గొంగళిపురుగులాగ గూడుగట్టుకుని లోపల ఏం జరుగుతున్నదీ ప్రపంచానికి తెలియకుండా తనొక్కడే కాలం గడిపే జీవితం మంచిదనే నిశ్చయానికి వచ్చాడు. హాస్పిటల్ కి యథాలాపంగా పోయి వస్తున్నాడు. యాంత్రికంగా తన వృత్తి ధర్మం నెరవేరుస్తున్నాడు.

చివరికి ఒకరోజు ఒకకేసు ఆపరేషనుకి వచ్చింది. రమణమూర్తికి చెయ్యడం యిష్టం లేదు. మిగిలిన వాటిలాగ అలవాటుగా చెయ్య గలిగింది కాదు. ప్రత్యేకమయిన ఏకాగ్రత అవసరం. తనపరిస్థితిలో అది సాధ్యం కాదని తాను చెయ్యలేనని చెప్పేసాడు. కాని యితర సర్జన్లు ఎవరూ ముందుకి రాలేదు. అంతకుముందు అటువంటివి రెండుమూడు సార్లు అతనే చేయడంచేత చివరికి రమణమూర్తికి తప్పనిసరి అయిపోయింది.

అతనికి మధ్యలోనే తెలిసి పోయింది తను ఆపరేషను సక్సెస్ చేయలేడని. మనసు నిలబడటం లేదు. ఏదో మొదలు పెట్టినందుకు పూర్తిచేయాల్సిన బాధ్యత ఉందన్నట్లు చేసేసాడు. ఆ సమయంలో పేషంటు జీవన్మరణ సమస్య, విలువ ఏ మాత్రం ఆలోచించలేదు. చివరికి ఏదేదో తనకి తోచినట్లు పూర్తి చేసాడు. పేషంటు ఆపరేషను టేబిలు మీద మధ్యలోనే మరణించాడు. పేషంటు బంధువులలో ఒక డాక్టరు ఆపరేషను జరుగుతూండగా ప్రక్కనే ఉండి చూసాడు.


వారం రోజులలో పరమణమూర్తి మీద కేసు పడింది తను సరిగా చేయవలసిన పద్ధతిలో చేయలేదని, కేవలం అతని నిర్లక్ష్యం వల్లనే రోగి మరణించటం జరిగిందని ఆరోపించ బడింది. రమణమూర్తి ఆశ్చర్యపడలేదు. బాధ పడలేదు. అతనికి తెలుసు తన నిర్లక్ష్యం వల్లనే ప్రాణహాని జరిగిందని. ఎంతో పేరున్న అతని మీదే యిటువంటిది రావటం మిగిలిన డాక్టర్లకే ఆశ్చర్యం కలిగింది. వాళ్ళు సహాయం చేస్తామన్నా వినకుండా తన పక్షం లాయరుని కూడా సంప్రతించ లేదు. పరిస్థితులు ఎటు దారితీస్తే ఆ విధంగానే నడచుకోడం శ్రేయస్కరం అని నిర్ణయించాడు.

అతని దగ్గర మిత్రులు మాత్రం ఊరుకోలేక పోయారు. కేసు కోర్టుకి వెళ్తే అనవసరమయిన ప్రశ్నలన్నీ వస్తాయి. అతని పరిస్థితి, భార్య గురించి వివరాలు బైటికి వస్తే యింకా బాధపడ్తాడని వాళ్ళే అవతలి వారి దగ్గరకి మధ్యవర్తులుగా వెళ్ళి ఏ పరి

**డాక్టర్ కబుర్లు**

[illegible]

కాన్సర్ కి పని చేసే కొత్త ఆంటీబయోటిక్ మందు ఒకటి కనిపెట్టారుట! వ్రణంతో బాధ పడుతున్న 78 మందికి ఈ



మందు వాడగా 32 మంది బాగా కోలుకున్నారుట. పడకవేసిన ఒక పేషంటు లేచి తిరిగాడుట.

దీనిని కనిపెట్టిన మనిషిపేరు డా॥ మోసెస్ టెండ్లర్. ఆయన సూక్ష్మ క్రిముల విషయం లోనూ, యూదుల ధర్మశాస్త్రాల విషయంలోనూ కూడా చాలా గట్టివాడు. హెర్మాన్ వూక్ అనే యూద రచయిత పుస్తకం రాస్తూ ఉంటే సహాయపడేకాలంలో గాడిదల మలవిసర్జన పదార్థాలని సేకరించి అనుశీలించాడు. ఈ కొత్త ఆంటీబయోటిక్ ని తయారుచేసే క్రిములని వేరు చేశాడు.

అన్నిరకాల కాన్సర్ వ్యాధులూ దీనికి లొంగవు. కాని, వ్రణాలు తగ్గి, రోగులు బలంకోలుకుంటూ ఉంటే కాన్సర్ చికిత్స మానవ సాధ్యం అనుకున్నా తప్పులేదు.

హెచ్. ఎల్. హెర్షన్ సన్
(కాపీరయిటు)

స్థితిలో అలా జరిగిందని నచ్చచెప్పి ఒప్పించారు. చివరికి కోర్టుకి పోవక్కర లేకుండా నష్టపరిహారం కొంత యిచ్చే ఏర్పాటు జరిగింది.

రమణమూర్తి ఆ దెబ్బనుంచి కోలుకునే లోగా మరొక సంఘటన జరిగింది. ఒక రోజు అతను వెళ్తూఉంటే హాస్పిటల్ తోటీ ఒకడు ప్రక్కవాడితో, ఆయన భార్య లేచిపోయింది, ఈయన పాపం కొడుకునెట్టుకుని ఒక్కడే ఉంటున్నాడని చెప్తూండగా ఆ మాటలు అతని చెవిలో పడ్డాయి.

ఆ మనిషిని వెంటనే తన గదిలోకి పిల్చి తిట్టాడు. వాడు భయపడి తనేమీ అనలేదన్నాడు. ఆ పైన రమణమూర్తికి ఒళ్లుమండి వాడిని చెంపమీద కొట్టాడు. ఆ నిప్పు నిముషాలలో అంతటా అలుముకుని మరొక గంటలో హాస్పిటల్లో ఉన్న తోటీ వాళ్లందరూ పనులు వదిలిపెట్టి బయటకి వచ్చేసారు నిరసనగా.


ఎప్పుడూ శాంతంగా ఉండే రమణమూర్తి అటు వంటి పని చేసాడంటే అందరికీ ఆశ్చర్యమే కలిగింది. సమ్మె రెండు రోజులు జరిగిన తరువాత రమణమూర్తి ఆలోచించి వాళ్ళు కోరినట్లు ఉద్యోగం రిజైన్ చేసాడు. ఆ క్షణం కోసమే తను ఎదురు చూస్తున్నట్లుగా హాస్పిటల్లో అందరికీ నవ్వుతూ వీడ్కోలు చెప్పి యింటికి వచ్చేసాడు. అప్పటికి మనసులో కోపం తీరి కొంచెం సంతృప్తి కలిగింది.

రెండు రోజులు ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చేసాడు. వీళ్లందరికి సాధ్యమయినంత దూరంగా వెళ్లిపోవాలి. అదే అతని కోరిక. వీలయితే ఎక్కడయినా ఉద్యోగం సంపాదించి దేశం విడిచి కూడా వెళ్లిపోవాలని అనిపించింది. అతనికి ఉన్నది ఫారిన్ డిగ్రీయే కాబట్టి అది అంత కష్టం కాదు. కాని మళ్లీ కొడుకు భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ఆ ప్రయత్నం విరమించాడు.

ఒక రోజు రాత్రికి రాత్రి యిల్లు వదిలిపెట్టి ఎవరికీ తెలియని మారుమూల పల్లెటూరు వెళ్లిపోయాడు. అతను ఎక్కడికి వెళ్లాడో ఏమిటో ఎవరికీ తెలియలేదు. అతను స్థిరపడిన వూరికి బస్సు మార్గమే కాని రైళ్లు లేవు. మొదటిసారి కొడుకు నెత్తుకుని ఆ వూరు నేలమీద అడుగు పెట్టి చాలా సంతోషించాడు. అందరూ క్రొత్త వాళ్లే. తన వెవరూ ఎరగరు. రమణమూర్తి ఉద్యోగం చేయకపోయినా అతనికున్న ఆస్తి, డబ్బు రెండు తరాలకి సరిపోతుంది. నెల రోజులలో ఆ వూళ్లోనే తనకి సరిపోయే విశాలమయిన యిల్లు కట్టించుకున్నాడు. చుట్టు ప్రక్కల వాటిమీద దాబుగా ఉండకుండా జాగ్రత్తపడి, యింట్లో వంటకి, పనికి నమ్మకమైన మనిషిని కుదుర్చుకున్నాడు. క్రొత్తలో అతను డాక్టరని తెలిసి చుట్టు ప్రక్కల వాళ్లు సహాయంకోసం వచ్చారు. రమణమూర్తి తను ఏమి చెయ్యలేనని చెప్పేసాడు. సాధ్యమయినంత సాధారణమయిన జీవితం గడపాలని అతని కోరిక. కాని ఒకటి రెండుసార్లు చావు బ్రతుకుల మధ్యనున్న కేసులు వచ్చినప్పుడు మాత్రం అతనిలోని మానవత్వం నిరాకరించలేక పోయింది. అప్పటికి తనకి చేతనయిన సహాయం చేసి మళ్లీ తన దగ్గరికి తీసుకురావద్దని చెప్పాడు.

మరొక నెల రోజులలో రమణమూర్తికి ఆ వాతావరణం, పరిసరాలు అలవాటు అవడమేకాక విడువలేనంత సన్నిహితంగా అయిపోయాయి.

(ముగింపు వైశాఖం)

కుటికురా
ఆయింట్ మెంట్
మీ చర్మాన్ని గురించి
మంచిశ్రద్ధ వహిస్తుంది

కుటికురా ఆయింట్‌మెంట్ మొటిమలు, సూరేడుకాయలు మరియు పొక్కులను తొలగించేందుకు మీ చర్మంలో చాలా లోతుకు వెడుతుంది. కాలుట, ఒరసిన లేక పొడి చర్మము, కందిన చర్మము, కోసుకొనుట, పురుగు కాట్లు, గజ్జి మొదలైన చర్మ వ్యాధులకు ఉపశమనము కలిగిస్తుంది. బడలిన శరీరాన్ని ఉత్తేజపరచి మృదువుగా నున్నగా వుండేలా వుంచుతుంది.




**కుటికురా ఆయింట్‌మెంట్**

చర్మ రక్షణకు ప్రపంచమంతా ప్రఖ్యాతి పొందింది.

2 సైజులలో లభిస్తోంది



([illegible])

శ్యామల కిటికీని ఆనుకుని నిలబడి వర్షాన్ని చూస్తోంది. బయట చినుకులు పడుతున్నాయి. క్రమంగా వర్షం పెద్దదౌతుంది. [illegible] చిన్న చినుకులన్నీ కలిసిపోయి ధారలుగా పడుతున్నాయి.

"నువ్వు నా మాటలు వినటం లేదు శ్యామూ!" అంతవరకూ దూరంగా కూర్చుని ఉత్సాహంగా మాట్లాడుతున్న జగన్నాథం ఆగి అన్నాడు.

"వింటున్నాను. చెప్పు".

జగన్నాథం లేచి దగ్గరగా వచ్చి ఆమె భుజాల చుట్టూ చేతులుంచి తన వైపుకి తిప్పుకున్నాడు. "ఏదో ఆలోచిస్తున్నావు"

"ఇవాళ వాని పుట్టిన రోజు." అతని భుజం మీద తల వాల్చుకుని మెల్లిగా అంది.

ఆమెను దగ్గరగా లాక్కున్నా డతను అర్థమయినట్లు.

"వర్షం తగ్గిపోని వెళ్దాం." ఆమె చెక్కిలికి తన ముఖం ఆన్చి అన్నాడు.

"ఎక్కడికి?"

"నువ్వు వెళ్ళి చూడాలనుకుంటున్న చోటికి." జగన్నాథంకి ఎప్పటికప్పుడు ఆమె హృదయంలో ఆగిపోతున్న, తీరకుండా కోరిక అర్థమవుతూనే ఉంది. కాని అప్పటి పరిస్థితిలో ఏమీ చేయలేక వూరుకుంటున్నాడు.

"నిజంగానా?" ఒక క్షణం ఆమె ముఖం ప్రకాశించింది. మరుక్షణం కనులు నీరసంగా వాలిపోయాయి. "నను మనని రానివ్వరు."

"నేను మాట్లాడుతానుగా. పర్వాలేదు."

"నువ్వు అలా అనవద్దు." శ్యామల భయపడి అంది. "నేనొక్కర్తినే వెళ్తాను. ఒక్క అయిదు నిముషాలు...... వూరా దూరంగా చూసి వెంటనే వచ్చేస్తాను. నువ్వు చూస్తే [illegible] కాదు."

ఆమె [illegible] అంతలోనే భయపడుతుంది. "ఇష్టం లేకపోతే నాకు [illegible] రానివ్వకుండా."

"ఏం చెప్పావు అప్పుడు?" జగన్నాథం అడిగాడు.

ఆమె ఆలోచించలేదు. "[illegible]! అలా ఒక్క సారి చూపించమని అడుగుతాను. [illegible] తన ఎదురుగానే తల బద్దలు కొట్టుకుంటాను."

"నువ్వు ఆ పని చేయకుండా చూడటానికి నేను కూడా వస్తాను."

శ్యామల ఒక క్షణం అతని కళ్ళలోకి చూసి తల వాల్చేసింది.

"నువ్వు బట్టలు మార్చుకునిరా. ఈలోగా వర్షం తగ్గుతుంది" జగన్నాథం మరేమీ అనకుండా ఆమెను లోపలికి పంపేశాడు.

కారిలో బజారు మధ్య కారు ఆపాడు. ఆమె మనసులో ఏముందో ముందే తెలుసునన్నట్లు నవ్వి చూశాడు. ఒక క్షణం సిగ్గుపడి చూసి చివరికి కారు దిగింది శ్యామల. జగన్నాథం వెనకాల దిగి నడిచాడు. నాలుగయిదు ఖరీదయిన బొమ్మలు బట్టలు, ఇంకా నచ్చినవన్నీ కొంది. మిఠాయి కుర్రాడు వచ్చి వాటినన్నిటినీ కారులో పెడుతుంటే జగన్నాథం ఆశ్చర్యంగా చూశాడు.

"నాకు నచ్చినవి యింకా చాలా ఉండిపోయాయి" శ్యామల అతన్ని చూసి చిరునవ్వు నవ్వింది.

"అబ్బ! ఎన్ని రోజులకి నీ ముఖాన సహజమయిన నవ్వు చూసాను." జగన్నాథం కూడా నవ్వి కారు స్టార్టు చేసాడు.

తరువాత దారిలో యిద్దరూ మవునంగానే ఉండిపోయారు. జగన్నాథంకి ఆమె ఆలోచనలని భంగం చేయడం యిష్టం లేకపోయింది.

కాని యింటి ముందు ఆగిన తరువాత ఒక్క చూపులో ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది. యింట్లో ఎవరో క్రొత్తవాళ్లు కనపడుతున్నారు. రమణమూర్తిది కాకుండా వేరెవరిదో నేమ్‌ప్లేట్ ఉంది బయట.

కారు ఆగడం చూసి యింట్లో నుండి ఎవరో బయటకి వచ్చారు.

"త్వరగా పోనీ. యిక్కడ యింక ఉండద్దు." శ్యామల అంది.

వీధి చివర ఆపి జగన్నాథం క్రిందికి దిగాడు. "నేనిప్పుడే వస్తాను కూర్చో." అని.

"వద్దు. వెళ్లద్దు." శ్యామల అతని ఉద్దేశ్యం గ్రహించింది.

జగన్నాథం విననట్లు వెళ్లిపోయి అయిదు నిముషాల తరువాత తిరిగి వచ్చాడు. శ్యామల ఆత్రంగా చూసింది కాని అతను ఏమీ చెప్పలేదు.

యింటికి మళ్లా వెనక్కి వచ్చిన తరువాత చెప్పాడు. "అద్దె కిచ్చాడుట. అతను ఎక్కడుంటాడో వాళ్లకి తెలియదు. డబ్బు అతని ఎకౌంటుకి బేంక్‌లో కడుతున్నారు. ఎడ్రసు యివ్వలేదు."

శ్యామల చాలా అర్థం చేసుకుంది.

"నాకేదయినా ఉద్యోగం చూసిపెట్టు. కాలక్షేపంగా ఉంటుంది."

"ఏం చేద్దామని ఉంది?"

"బి.ఇడి. చదువుతాను." ఆలోచించి అంది.

"ట్రైనింగ్ అక్కర లేకుండానే దొరుకుతుంది. ఈ సిటీ నిండా చాలా ప్రైవేటు స్కూళ్లు ఉన్నాయి." జగన్నాథం ఒప్పుకున్నాడు.

"అయితే త్వరలో చూసిపెట్టు." శ్యామల నిర్లిప్తంగా అని అతనివైపు చూడకుండా అక్కడ నుంచి వెళ్లిపోయింది.

సజలమయిన ఆమె కనుల మెరుపు జగన్నాథం చూడలేదు.

* * *

అక్కడికి రమణమూర్తి వచ్చి సంవత్సరం తిరిగి పోయింది. అతను వద్దనుకున్నా చుట్టుప్రక్కల అందరికీ అతనే డాక్టరయిపోయాడు. ప్రొద్దున్న వూరంతా చుట్టిరావడం అవసరమయితే రోగుల్ని చూడటానికి దగ్గర వూర్లకి నడచి వెళ్లటం కూడా తప్పటం లేదు. సాయంకాలం పొలాల గట్ల వెంబడి కొడుకుని తన కూడా నడిపించి వాహ్యాళికి వెళ్లటం అతనికి యిష్ట మయిన పనులలో ఒకటి.

జ్ఞాపకాలు మనసులో వెనుకబడి పోతున్నాయి. ఆ రోజు సాయంకాలం రమణమూర్తి ఒక్కడే బయటకి వెళ్లి చీకటి పడుతూండగా యింటికి తిరిగి వచ్చాడు. యింటి ముందు నలుగురయిదుగురు కూర్చుని తీరికగా మాట్లాడుకుంటున్నరు.

"బాబుగా రొచ్చారురా. లెగండి." ఒకడు అతను దగ్గరగా రావటం చూసి నోట్లో వెలుగుతున్న చుట్ట పారేసి నిల్చున్నాడు.

"ఏమిటి నాగన్నా?" అడిగాడు.

"మా బామ్మరది సింహాచలంకి అమ్మోరొచ్చిందండి. యియ్యాల వుష్ణం జోరుగుందట. పనిలో కెల్లొద్దంటే యినలేదు. ఆడ ఉన్నట్టుండి క్రింద పడ్డాటండి. స్పృహలేదు. యిదిగో యీళ్లు మీకాడకి మోసుకు వచ్చారు."

"చూద్దాం పద."

"వరండాలో పండబెట్టామండి."

"లాంతరు సరిగా చూపించు." రమణమూర్తి వంగి బల్లమీద స్మారకం లేకుండా పడిఉన్న మనిషిని అనుమానంగా చూసాడు.

ఒక్క చూపులోనే అతనికి అదేమిటో అర్థమయిపోయింది.

"నాగన్నా! ఈ మనిషికి కావలసిన వాళ్లు మరొకరు ఉండి మిగిలిన వాళ్లు వెళ్లిపోవచ్చు. వీడికి మశూచి లాగుంది."

"ఒయ్. అంతేనంటారా? యింట్లో ఆడోళ్లు కూడా అదే భయపడుతున్నారండి." వాడి భయంలో అమాయికత్వం నిండింది.

"యిది అంటువ్యాధి. నీణ్ణి యింటికి తీసుకు పోకూడదు. యిలాగే పెద్ద హాస్పిటలికి తీసుకు పొండి."

"అదెలాగండి బాబయ్యా! మీకు తెలుసుగదా ఆసుపత్రి సుట్టుప్రక్కల లేను. మీరే వైద్యం సెయ్యండి. భగమంతుడి నాటి వోరు." వాడు బ్రతిమాలుతూంటే ఎలా నచ్చచెప్పాలో తెలియలేదు అతనికి. ముందు తన యింట్లో నుంచి పంపేయాలని భయపడ్డాడు.

"బాబూ! వూరికి చివరుందండి యీడిల్లు. క్రొత్త వసారా దింపాం దూరంగా. అందులో ఉంచి వైద్యం చెయ్యండి మారాజా!" వాడు కాళ్ల మీద పడటానికి కూడా వెనుదీయలేదు.

రమణమూర్తి ఆలోచించాడు. ఆ మనిషున్న స్థితిలో హాస్పిటల్ వరకూ చేరగలడని తోచలేదు. "సరే ముందు యిక్కడి నుంచి తీసుకుపొండి ఎలా తీసుకువెళ్తారు?" "చేతుల మీద మోసుకుపోతాం. అరే ఎంకా పట్టరా." వాడు రమణమూర్తి వైద్యం చేస్తాడేమోనని ఉత్సాహంగా అన్నాడు.

వాళ్లు ఆ మనిషిని తీసుకుని పోయారు.

రమణమూర్తి యింట్లో పనివాడిని పిల్చి కేకలేసాడు. వాళ్లని యింట్లోకి రానిచ్చినందుకు. "నాకేం తెల్సండి. మనిషికి స్మారకం లేదని పండబెట్టమన్నానండి." వాడు భయపడ్తూ జవాబిచ్చాడు.

"సరేలే. ముందు వెళ్లి కరణంగారిని ఉన్నపళాన రమ్మని పిలచుకురా." వాడిని పరుగెత్తించాడు. తరువాత లోపల సుఖంగా నిద్రపోతున్న కొడుకుని చూసి సంతృప్తిగా నిట్టూర్చి మళ్లీ యింటి బయటికి వచ్చి నిల్చున్నాడు.

పది నిముషాలలో దూరంగా హరికెన్ లాంతరుతో యిద్దరు మనుషులు వస్తూ కనిపించారు. అతను ఎదురు వెళ్లాడు.

"కరణంగారూ. నాగన్న బావమరదట. వాడికి మశూచి. మీకు తెలుసు కదా. విస్ఫోటకం బె దూరానికి అంటుకుంటుంది. ఎవరినీ పిలయినంతవరకూ దగ్గరకు చేరనీయకండి. నా దగ్గర మందులేవీ లేవు. వూళ్లో ఉంచడం అంత మంచిది కాదని పిస్తోంది. నేనిప్పుడు బస్సులో ఏలూరు వెళ్లి అంబులెన్సు పంపడానికి వీలవుతుందేమో అడుగుతాను." గబగబా చెప్పాడు.

"అలాగే లెండి నేను చూసుకుంటాను." కరణం అన్నాడు. "మరి వాడి సంగతేమిటి యిప్పుడు?" "నేనేమీ చెయ్యలేనిప్పుడు. మరెవ్వరినీ దగ్గరకు చేరనీయకండి. అంతకు మించి చేయ గలిగింది లేదు."

రాత్రికి రాత్రే రమణమూర్తి ఏలూరు వెళ్లి తమ వూళ్లో మశూచి కేసు ఒకటి ఉన్నాడని చెప్పాడు. వాళ్లు మిగిలిన రోగులుండేచోట అంటువ్యాధి రోగిని జేర్చుకోడానికి సందేహించి వీలుకాదన్నారు.

"అయితే దూరంగా ఏమయినా గది ఖాళీ చేసయినా చేర్చుకోండి. చెప్పడం వరకే నా బాధ్యత" రమణమూర్తికి కోపం వచ్చింది.

చివరికి వాళ్లు దానికి ఒప్పుకున్నారు. కాని తెల్లవారేదాకా అంబులెన్సు కుదరలేదు. డ్రైవరు అందుబాటులో లేడనో, రిపేరులో ఉందనో చెప్పారు.

అతను చేసేదేమీలేక తెల్లవారుజామున తను ఒక్కడే కావలసిన మందులన్నీ కొని తిరిగి వచ్చేసాడు. వాళ్ల వూరికి మరికొంచెం దగ్గర్లోనే చిన్న గవర్నమెంటు హాస్పిటల్ ఉంది కాని అక్కడ అప్పుడప్పుడు గ్లూకోజు కూడా దొరకదని అతనికి తెలుసు. అందుచేత అక్కడికే తీసుకు వెళ్లమని చెప్పలేక పోయాడు.

రమణమూర్తి వచ్చేసరికి రాత్రి మనిషి చనిపోయి ఉన్నాడు. ప్రొద్దున్న ఏడు గంటలకి అంబులెన్సు వచ్చింది. దానితో ఒక నర్సు, డాక్టరు కూడా వచ్చారు.

వూళ్లో అందరికీ వాక్సినేషను చేయించి అంతకు మించి చేసేదేమీ లేక వాళ్లు తిరిగి వెళ్లిపోయారు.

రెండు రోజుల తరువాత యింకొక మనిషికి సూచనలు కనిపించాయి. రమణమూర్తి తను ఆ మనిషి దగ్గర ఉండిపోయి మరొకరిని ఏలూరు పంపాడు. ఈసారి అంబ్యులెన్సు వెంటనే వచ్చింది సాయంకాలంకి. ఆ మనిషిని అందులో పంపేసి రమణమూర్తి యింటికి తిరిగి వచ్చేసరికి చీకటి పడింది. అతనికి వ్యాధి కార్చిచ్చులా వ్యాపిస్తుందేమోనని భయంగా ఉంది మనసులో. తనా వూరు వదిలిపెట్టి పోవడమేమోనని కూడా ఒక క్షణం ఆలోచించాడు. అంత స్వార్థానికి అతని వృత్తి ధర్మం అంగీకరించలేదు.

యింటికి వచ్చేసరికి పనివాడు పిడుగులాంటి వార్త వినిపించాడు.

"అబ్బాయిగారికి వుష్ణంగా ఉందండి. మీరు

వచ్చిన వేళ నుండి పడుకునే ఉన్నారు.'' రమణమూర్తి కోపంలో ఎడిని కొట్టినంత పని చేసాడు. తనకి వెంటనే కబురంపలేదని. అతను పొద్దున్నగా యింట్లోనుంచి వెళ్ళి అప్పుడే తిరిగి వచ్చాడు.

నాని శరీరం కాగుతోంది. వేడితో నిద్రపోతున్నాడు. రమణమూర్తికి రక్తం స్తంభించిపోతేనా అన్నంత నీరసం వచ్చింది. అప్పటికి రాత్రి చీకటిపడి చాలా సేపయింది. ఏలూరు వెళ్ళే ఆఖరి బస్సు కూడా వెళ్ళిపోయి ఉంటుంది.

''మామూలు జ్వరమే కావచ్చు. తనెందుకు అనవసరంగా భయపడాలి? రమణమూర్తి ధైర్యం తెచ్చుకున్నాడు. అయినా రాత్రంతా జాగారం చేసాడు భయంతో. చివరికి తెల్లవారు జామున మగతగా నిద్రపట్టేసి మళ్ళా మెలకువ వచ్చేసరికి ఎండ వచ్చేసింది.

అతని జీవితంలో ఆశ అన్నది ఏ మూలలయినా మిగిలి ఉంటే అది ఆ క్షణంలో చచ్చి పోయింది.

నానికి జ్వరం 105 డిగ్రీలుంది. వంటిమీద అక్కడక్కడ తెల్లగా, ఎర్రగా పొక్కులు కనపడుతున్నాయి.

''భగవంతుడా! నాకున్న ఒక్క ప్రియమయిన వస్తువుని కూడా చివరికి దూరం చేస్తున్నావా!'' అతని చేతులు కంటినీరు తుడుచుకోడానికి కూడా సత్తువ కోల్పోయాయి. చివరికి ఏదో ధైర్యం తెచ్చుకుని కొడుకు మంచం ఆదీ మార్చి చివర గదిలో ఉంచాడు. పనివాడిని యింటికి పొమ్మని పంపేసాడు.

ఆ మొదటి క్షణంలోనే నాని బ్రతకడనే అపనమ్మకం ఏదో పీడించింది. మధ్యాహ్నానికి ఏలూరు పంపిన వ్యక్తి తిరిగి వచ్చి అంబులెన్సు రిపేరుకి పోయింది. వచ్చిన తరువాత పంపుతామనే చావు కబురు తెచ్చాడు.

ఇతర ప్రయత్నాల ద్వారా హాస్పిటల్‌కి తీసుకుపోడానికి ప్రయత్నించడం కన్న తన దగ్గరున్న మందులతో అక్కడే మృత్యువుతో పోరాడటం మంచిదని నిశ్చయానికి వచ్చాడు రమణమూర్తి. ఎక్కడయినా చేయగలిగింది ఒక్కటే.

క్రమంగా అప్పటికి నాని బ్రతుకుతాడనే ఆశ అతనిలో హరించి పోయింది ఏదో దివ్యజ్ఞానం తెలిసిన వ్యక్తిలా. మనసు రాయి చేసుకుని నిబ్బరంగా ఉండిపోయాడు. కరణం, వాళ్ళు చూడటానికి వచ్చారు తెలిసి.

''రాకండి.'' రమణమూర్తి బ్రతిమాలాడు. ''మీరు చెయ్యగలిగితే ఒక సహాయం చేయండి. ఒక టెలిగ్రాం యిస్తాను. ఎవరయినా మనిషిని పంపి అది వెంటనే వెళ్ళేలా చూడండి.'' ''నేనే వెళ్తాను. యిటు తెండి.'' ఆయన మర్యాదగా అన్నాడు.

రమణమూర్తి జగన్నాథం ఎడ్రసుకి శ్యామలని వెంటనే రమ్మని వ్రాసి యిచ్చాడు. ఎంత కాదనుకున్నా తమ యిద్దరి రక్తం పంచుకుని పుట్టాడు నాని. అవే ఆఖరి క్షణాలుగా భగవంతుడు శాసిస్తే ఆమెకి ఆఖరి చూపులు దక్కే అవకాశం కల్పించడం న్యాయం అని తోచింది.

# సంస్కారానికి...

మరునాడు మధ్యాహ్నానికి హాస్పిటల్ కారు ఏదో వచ్చింది. రమణమూర్తి పంపనని చెప్పేసాడు. అతనికి మొండి ధైర్యంగా ఉంది. 'బహుశ నాని చచ్చిపోతాడు. అంతకు మించి భగవంతుడు ఏమి చేయలేడు.'' అనుకోగలిగిన నిర్లక్ష్యం వచ్చింది.

శ్యామలకి రమణమూర్తి టెలిగ్రాం అందేటప్పటికి జగన్నాథం వూళ్ళో లేడు. బిజినెస్ మీద దగ్గర వూరు వెళ్ళాడు. ఆ రోజే రావాలి. ఆమె అతనికోసం ఆగలేక పోయింది. యింట్లో చీటి వ్రాసి ఉంచి టెలిగ్రాం మీది ఎడ్రసు తీసుకుని అక్కడినుంచే టాక్సీలో సరాసరి బయలు దేరింది వెంటనే.

'నాని కేమయి ఉంటుంది? తన మీద కోపంతో కబురు తెప్పించడానికి భర్త అటువంటి టెలిగ్రాం యిచ్చి ఉంటాడేమో ననే ఆశ లోపల మిణుకు మంటోంది.

ప్రొద్దుగూకే సమయానికి టాక్సీ వూరికి చేరుకుంది. రోడ్డుకి ఫర్లాంగు దూరంలో ఉంది యిల్లు ఎవరో దారి చూపించారు. అంతవరకూ ఉన్న నిబ్బరం కూడా సడలి పోయింది శ్యామలకి. అడ్డంగా ఉన్న పొలంగట్టుమీద పరుగెత్తింది. శరీరం అంతటా వణికి పోతోంది. మట్టి పెళ్ళలు కాళ్ళకి తగిలి మధ్యలో ఒకసారి పడి లేచింది. కళ్ళకి మనుష్యులు దూరంగా అస్పష్టంగా కనపడుతున్నారు యిద్దరో ముగ్గురో. దగ్గరగా వచ్చేసరికి యింటి ముందు మంచం కనబడుతోంది మసకగా.

ఆమెకి కాళ్ళు గాలిలో తేలిపోతున్నాయి అనిపించింది.

సరిగా పది గజాల దూరంలో ప్రమాదం శంకించినట్లు గభాలున ఆగిపోయింది.

రమణమూర్తి మోకాళ్ళమీద తల ఆన్చుకుని క్రింద కూర్చున్నాడు దూరంగా. వూళ్ళో నలుగురు ముఖ్యులు అతనికి సహాయంగా వచ్చారు. ''బాబూ! ఆ అమ్మ ఎవరో వచ్చారు చూడండి.'' వాళ్ళే చెప్పారు.

రమణమూర్తి తల యెత్తి చూసాడు. ఆ క్షణంలో శ్యామలని చూసిన వాళ్ళెవరూ ఆమెలో ప్రాణం ఉందని అనుకోలేరు.




అతను లేచి ఎదురుగా వెళ్ళాడు.

'నాని కేమయింది?' ఆమె అడిగాననుకుంది. వణకుతున్న పెదవుల మధ్య నుండి శబ్దం ఏదీ రాలేదు.

''అంతా అయిపోయింది శ్యామలా. నాని నీకూ, నాకూ యిద్దరికీ మిగుల లేదు.'' రమణమూర్తి మాటలు అతి సాధారణంగా వచ్చాయి.

ఆమె వినిపించుకోలేదు. అతన్ని చేత్తో ప్రక్కకి త్రోసేసి ఒక్కసారి మంచం దగ్గరగా పరుగెట్టి చూసింది.

ఆమె ఆఖరిసారి చూసినప్పుడు నాని రెండేళ్ళవాడు. ముద్దుగా ఆరోగ్యంగా ఉండేవాడు. మంచం మీదున్న శరీరం యింకా పొడవుగా ఉంది. ముఖం భయంకరంగా....

''వీడు నాని కాదు. నాకు నానిని చూపించండి'' మాటలలో ఏడుపు మిళితమయి పోతూండగా భర్తని గట్టిగా వాటేసుకుంది. అతను ఆమెను అసంకల్పంగానే గట్టిగా పట్టుకుని దూరంగా ఒకడుగు వేసాడు.

'పాపం తల్లి గావును. కొంచెం ముందు వచ్చి ఉంటే ఆఖరి చూపులు దక్కేవి. అక్కడున్న వారిలో వారు అనుకుంటున్నారు.

అప్పటికి సత్యం గ్రహించిన దానిలా శ్యామల భర్త చేతులలో నుంచి విడిపించుకుని 'నానీ!' అని గొంతుక బ్రద్దలయేలా అరచి మంచం దగ్గరకి పరుగెట్టి మీద పడింది.

శ్యామల గుండెలో బాధ శరీరంలో ప్రతి అణువును చీల్చుకుని బయటికి వచ్చింది.

''ముట్టుకోకు శ్యామలా!'' రమణమూర్తి ఆమెను బలవంతంగా దూరానికి లాక్కుని వచ్చాడు. కడుపుకోత ఎవరికయినా ఒకటే. సంఘంలో పతితకయినా, పునీతకయినా, చదువుకున్న సంస్కారికయినా బాధ ఒకటే. అది వ్రాయాలని ప్రయత్నించడం అప్రయోజనం.

''బాబూ! కరణంగారింటికి తీసుకుపొండి ఆడోళ్ళు అన్నీ చూసుకుంటారు.'' ఒకతను అన్నాడు చివరకి.

రాత్రి గడిచింది.

ప్రొద్దున్న ఏడు గంటలవేళ జగన్నాథం వెతుక్కుంటూ వచ్చాడు కారుమీద. ''శ్యామలను తీసుకు వెళ్ళండి. యిక్కడ చేసేదేమీ లేదు.'' రమణమూర్తికి అంతవరకూ కొడుకు పోయినందుకు ఏడ్పులేదు. కాని అప్పుడు మాత్రం కంఠం పూడుకు పోయింది.

తరువాత యిద్దరూ వాళ్ళు శ్యామలను పట్టుకుని జాగ్రత్తగా కారు ఎక్కించారు. ఆమె భర్త అక్కడే ఉన్నాడన్న సంగతి కూడా మరచిపోయింది.

''నాని చచ్చిపోయాడు. నా మూలంగానే.'' జగన్నాథంని గట్టిగా పట్టుకుంది. ఒక్క రాత్రి వేదనలో శ్యామల రూపురేఖలు మారిపోయాయి. ముఖం పీక్కుని పోయింది. కళ్ళు ఎర్రగా, లోపలికి పోయి శరీరం పడిన శ్రమనంతనీ తమలో




సపట్ మలామ్

బొమర, గజ్జి, చిడుము
పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను
పోగొట్టుటకు దివ్యమైనది.

SAPAT & CO., BOMBAY 2.


TEL.

ఏజంటు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం పేట, విజయవాడ—2.



మీకు: చల్లని కమ్మని సువాసనకు ఈ "ముద్ర" సూచన
ఎక్లా ఉత్కృష్టమైన కొత్త టాల్క్

సువాసన చాల సేపటివరకు ఉండును...ఉత్తేజ పరచు గుణము కలది ఎక్లా! వాడి చూడండి! ఈ పౌడరు యొక్క ఉత్తేజమును చవి చూడండి! ఇది చల్లని కమ్మని సువాసనకు "ముద్ర." దిన మంతయు మిమ్ములను ఉత్తేజపరచుటకు చేయ బడినది. ఈ దినమే ఎక్లాను కొనండి. ప్రతిరోజూ దీనిని వాడండి.




కాల్గేట్‌వారి ఒక ఉత్తమమైన ఉత్పాదనము

EC. G 4.TE


# సంస్కారానికి...

యిముడ్చుకున్నాయి.

జగన్నాథం ఒక క్షణం ఏ నిశ్చయం లేనివాడులా చూసి చివరికి రమణమూర్తి దగ్గరగా వచ్చాడు. అతని చూపులు మాటలకి అతీతమయిన సందేశం ఏదో అందజేయాలని ప్రయత్నించాయి.

చివరకి అతని పెదవులు కదిలి మాటలు బయటకి వచ్చాయి. ''మీరు కూడా రండి.'

రమణమూర్తి పెదవులు జవాబుగా సాగి నవ్వడానికి ప్రయత్నించాయి. జగన్నాథం క్షణంలో వెనక్కి తిరిగి వెళ్ళి కారులో కూర్చున్నాడు.

కారు వెళ్ళిపోయిన దుమ్ముకూడా అణగారి పోయేవరకూ రమణమూర్తి చూస్తూ నిలబడి పోయాడు.

* * *

కాలం ఎవరి కోసమూ ఆగదు. పుట్టుకకి సంతోషించడం, చావుకి ఏడ్వటం తాత్కాలికం. మరపు భగవంతుడు మన కిచ్చినవరమే. చివరికి మిగిలేది మన స్వార్థం.

శ్యామల కొడుకుకోసం నెల రోజులు ప్రతి రోజూ ఏడుస్తుంది. తరువాత గుర్తుకి వచ్చినప్పుడు మాత్రమే ఏడుస్తుంది. కొన్నాళ్ళకి కొడుకు పుట్టిన రోజు, చచ్చిపోయిన రోజులలో మాత్రం ఏడుస్తుంది. మరికొన్ని సంవత్సరాలకి జీవితంలో క్రొత్తగా నవ్వు ఏడుపుతో సమంగా మిశ్రితమయిపోయి చివరికి తన కొక కొడుకు చిన్నప్పుడే చనిపోయాడనే సత్యం మాత్రం గుర్తు చేసుకుంటుంది.

ఈ సత్యం ఎవరికయినా యింతే.

శ్యామల పేరున జగన్నాథం ఎడ్రసుకి ఒక కవరు వచ్చింది. జగన్నాథం అందుకుని ఒక క్షణం సందేహించి అదే విప్పి చదివాడు.

శ్యామలా!

యిందులో మరొక కాగితం ఉంది. అందులో మరెవ్వరితోనయినా నీ వివాహానికి అడ్డు లేకుండా నా సమ్మతి తెలియజేస్తూ వ్రాసాను. నేను మరొక రెండు నెలలలో యీ దేశం విడిచిపెట్టి వెళ్ళి పోతున్నాను.

జరగ వలసినదంతా అయిన తరువాత తప్పు ఎవరిదయినా ఒకటే. మన యిద్దరి మధ్య భూమి బీటలు తీసి యిద్దరినీ దూరం చేసింది. యిప్పుడు మన యిద్దరం ఒకరి నొకరు అందుకోడానికి చేతులు చాచి ప్రయోజనం లేదు. నాని జ్ఞాపకాలతో యిక్కడ నేను బ్రతకలేను.

జగన్నాథంతో వివాహం మారిందని ఒప్పుకున్నానని చెప్పు. యింతకంటె ఏమి వ్రాయటానికయినా అశక్తుణ్ణి.

రమణమూర్తి.

జగన్నాథం రెండవ కాగితం విప్పి చూసి జేబులో పెట్టుకుని తను చదివిన కాగితం చింపి ముక్కలు అవతల పారేసాడు.

(అయిపోయింది)